ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 56 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | ఆదివారం 2 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 56 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | SUN 2 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## కాశీబుగ్గ తొక్కిసలాటపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి... రూ.2 లక్షల పరిహారం

- శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట
- 9 మంది భక్తుల మృతి
- ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ
- పీఎం జాతీయ సహాయ నిధి నుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది మరణించిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన అత్యంత

వివరాలు 2లో..



- కాశీబుగ్గ ప్రమాద ఘటనపై ఏపీ ప్రభుత్వం ప్రకటన
- ఘటనలో 9 మంది భక్తులు మృతి, 13 మందికి గాయాలు
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున చికిత్స ఖర్చులు
- ఘటనపై ఉన్నతస్థాయి కమిటీతో విచారణకు ఆదేశం
- భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ

# కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట, 9 మంది భక్తుల మృతి

- ఏకాదశి కావడంతో ఆలయానికి భారీగా పోటెత్తిన భక్తులు
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం
- కొనసాగుతున్న సహాయక చర్యలు.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం





పెన్ పవర్ డెస్క్:శ్రీకాకుళం జిల్లాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. కాశీబుగ్గ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఏకాదశి పర్వదినం కావడంతో ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడమే ఈ విషాదానికి కారణమైంది. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు కాశీబుగ్గ ఆలయానికి పోటెత్తారు. ఒక్కసారిగా రద్దీ పెరిగిపోవడంతో తోపులాట జరిగి, అది కాస్తా తొక్కిసలాటకు దారితీసింది. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే పలువురు భక్తులు కిందపడిపోయారు. వారిపై నుంచి ఇతరులు పరుగులు తీయడంతో ఊపిరాడక కొందరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ విషాద ఘటనలో భక్తులు మృతి చెందడం హృదయ విదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. గాయపడిన వారికి వేగంగా, సరైన వైద్యం అందించాలని

వివరాలు 2లో..

## కాశీబుగ్గలో తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

- అంతపెద్ద తుపానులో ఎక్కువ ప్రాణనష్టం లేకుండా చూశాం... కానీ ఇవాళ భారీ ప్రాణ నష్టం జరిగింది: సీఎం చంద్రబాబు
- కాశీబుగ్గ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం
- ప్రైవేటు వ్యక్తుల బాధ్యతారాహిత్యం వల్లే ఈ ఘోరం జరిగిందని వ్యాఖ్య
- ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- పోలీసులకు ముందే సమాచారం ఇచ్చి ఉంటే ప్రాణనష్టం ఉండేది కాదన్న సీఎం
- సత్యసాయి జిల్లా సభలో మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటింపు
- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఈ ఘటనపై స్పందించిన చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తుల బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం కారణంగానే ఇంత పెద్ద ప్రాణనష్టం జరగడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ దుర్ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పెద్దన్నవారిపల్లిలో 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ కాశీబుగ్గ ఘటనను ప్రస్తావించారు.

అంత పెద్ద తుపానులో ముందస్తు ప్రణాళిక ద్వారా ఎక్కువ ప్రాణ నష్టం లేకుండా చూడగలిగామని... తీరా చూస్తే ఈరోజు ప్రైవేటు వ్యక్తుల బాధ్యతా రాహిత్య చర్యలతో ఇంత పెద్ద

వివరాలు 2లో..

## బీజేపీ, జేడీయూ ఇన్నేళ్లేం చేశాయి?

ఎన్డీయే కీలక హామీపై ప్రియాంక గాంధీ ప్రశ్న



- ఎన్డీయే కోటి ఉద్యోగాల హామీ గురించి మీడియా ప్రశ్నించగా స్పందించిన ప్రియాంక గాంధీ
- బీజేపీ నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శ
- ప్రజల దృష్టిని మళ్లించలేక ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆగ్రహం

వివరాలు 2లో..



## బీహార్ లో ఎన్నికల ప్రచారానికి మొంథా తుపాను దెబ్బ

- బీహార్‌ను అతలాకుతలం చేస్తున్న మొంథా తుపాను
- ఎన్నికల ప్రచార సభలపై తీవ్ర ప్రభావం
- హెలికాప్టర్లు ఎగరక పలువురు నేతల ర్యాలీలు రద్దు
- వరి పంటకు తీవ్ర నష్టం.. రైతుల ఆందోళన
- పలు జిల్లాలకు భారీ వర్ష సూచన జారీ
- ఆదివారం నుంచి వాతావరణంలో మెరుగుదల

పెన్ పవర్ డెస్క్:తీరం దాటినా గానీ మొంథా తుపాను అనేక రాష్ట్రాలను అతలాకుతలం చేస్తోంది. తాజాగా, బీహార్ రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలుల కారణంగా జనజీవనం స్తంభించడంతో పాటు, రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ప్రతికూల వాతావరణంతో శుక్రవారం దాదాపు 23 ఎన్నికల ర్యాలీలు రద్దయ్యాయి. శనివారం కూడా ఇదే పరిస్థితి కొనసాగనుంది. వాతావరణం అనుకూలించ

వివరాలు 2లో..

## ఏపీలో ఈ నెల 3 నుంచి ధాన్యం కొనుగోళ్లు... 48 గంటల్లోనే రైతులకు డబ్బులు

- నవంబరు 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు
- వాట్సాప్ సందేశంతో సులభంగా రైతుల రిజిస్ట్రేషన్
- ఈ ఖరీఫ్ సీజన్‌లో 51 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం
- ధాన్యం కొన్న 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకు పైగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- తాడేపల్లిగూడెంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న మంత్రి నాదెండ్ల

వివరాలు 2లో..



## కాశీబుగ్గ ఆలయం ప్రభుత్వానికి చెందినది కాదు: దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫ్యాక్ట్ చెక్

- శ్రీకాకుళం కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటపై స్పందించిన మంత్రి ఆనం
- వెంకటేశ్వర ఆలయం ప్రభుత్వ దేవాదాయ శాఖ పరిధిలో లేదని స్పష్టీకరణ
- ఓ ప్రైవేట్ వ్యక్తి తన సొంత స్థలంలో, సొంత నిధులతో నిర్మించిన ఆలయమని వెల్లడి
- 3 వేల సామర్థ్యమున్న ఆలయానికి 25 వేల మంది రావడమే ప్రమాదానికి కారణం
- నిర్వాహకులు ఏర్పాట్లు చేయకపోగా, ప్రభుత్వానికి సమాచారం ఇవ్వలేదని ఆరోపణ
- సీఎం ఆదేశాలతో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయని వెల్లడి

వివరాలు 2లో..



## గత ప్రభుత్వ హయాంలో నా ఫ్యామిలీని టార్గెట్ చేశారు

- మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ సంచలన వ్యాఖ్యలు
- ఫ్యామిలీపై క్రిమినల్ కేసులు పెట్టారని ఆరోపణ
- అమరావతి రైతుల పోరాటాన్ని కొనియాడిన మాజీ సీజేఐ



పెన్ పవర్ డెస్క్:సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హ యాంలో తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేశారని ఆయన ఆరోపించారు.

వివరాలు 2లో..

## హైదరాబాద్ స్కూల్లో విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన నారా భువనేశ్వరి

- ఎన్టీఆర్ ట్రస్ట్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భువనేశ్వరి సందడి
- విద్యార్థులతో ముచ్చటించిన నారా భువనేశ్వరి
- ఎన్టీఆర్ కుటీరంలో జరిగే స్పోర్ట్స్ ఫెస్ట్‌ను ప్రారంభించిన నారా భువనేశ్వరి

వివరాలు 2లో..



## అమెరికా షట్ డౌన్.. 31 రోజుల్లో రూ. 62 వేల కోట్ల సంపద ఆవిరి

- కీలక బిల్లుల విషయంలో అధికార, విపక్షాల మధ్య కుదరని సయోధ్య
- షట్ డౌన్ ప్రభావంపై కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ అంచనాలు విడుదల
- 8 వారాలు షట్ డౌన్ అయితే 14 బిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం జరుగుతుందని అంచనా



పెన్ పవర్ డెస్క్:అమెరికాలో షట్‌డౌన్ కొనసాగుతోంది. కీలక బిల్లుల విషయంలో అధికార, విపక్షాల మధ్య సయోధ్య కుదరకపోవడంతో 31 రోజులుగా అమెరికా ఆర్థిక వ్యవస్థ షట్ డౌన్‌లోనే ఉంది. నెల రోజులకు పైగా షట్‌డౌన్ కావడంతో అమెరికా ఆర్థిక వ్యవస్థలో 7 బిలియన్ డాలర్లకు పైగా సంపద ఆవిరైంది. ఈ మేరకు కాంగ్రెషనల్ బడ్జెట్ కార్యాలయం అంచనా వేసింది. ఇది మన కరెన్సీలో రూ. 62,149 కోట్లకు పైగా ఉంటుంది.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# అయితే 150..లేకపోతే 10.. ప్రశాంత్ కిషోర్ లెక్కలేంటో?

దేశంలోనే అత్యంత పాపులర్ పొలిటికల్ స్ట్రాటజిస్ట్ (వ్యూహకర్త)గా పేరుగాంచిన ప్రశాంత్ కిశోర్ (పీకే) సొంత రాష్ట్రం బిహార్ రాజకీయాల్లో ఎదుర్కొంటున్న సవాళ్లు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. నరేంద్ర మోదీ, జగన్, స్టాలిన్, మమతా బెనర్జీ లాంటి ఎందరినో ప్రధానులను (మోడీని), ముఖ్యమంత్రులను చేసిన ఘనత ఆయనకు ఉంది. అలాంటి పీకే, తన జన సురాజ్ పార్టీ ని బిహార్‌లో అధికారంలోకి తెచ్చే విషయంలో మాత్రం ఆపసోపాలు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**150 లేకపోతే 10... లెక్కల్లో మ్యాజిక్**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పీకే చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత ఆజ్యం పోశాయి. తమ పార్టీకి 150కి పైగా సీట్లు వస్తాయని, లేకపోతే 10 కంటే తక్కువ సీట్లకే పరిమితం అవుతామని ఆయన ప్రకటించడం వ్యూహాత్మకంగా కనిపిస్తోంది. మధ్యేమార్గం ఉండదంటూ ఆయన చేసిన వ్యాఖ్య... ఓటర్లను జన సురాజ్ వైపు మొగ్గు చూపేలా, దీర్ఘకాలంగా నెలకొన్న నిరాశను తొలగించేలా విశ్వాసాన్ని నింపే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ప్రకటన పీకేకు ఉన్న లెక్కల మీద నమ్మకాన్ని సూచించినా, ఇది బిహార్ ఓటర్ల మనసును ఎంతవరకు ప్రభావితం చేస్తుందనేది చూడాలి.

**సొంత పోటీపై వెనుకడుగు ఎందుకు?**

జన సురాజ్ పార్టీని స్థాపించినా, పీకే సొంతంగా పోటీ చేయకపోవడం కూడా విమర్శలకు కేంద్రబిందువైంది. ఒకానొక దశలో రాఘోపూర్ లేదా కర్గాహర్ నుంచి బరిలో ఉంటానని పీకే హింట్ ఇచ్చినా, తుది నిర్ణయంగా ఈ ఎన్నికల్లో పోటీ చేయకూడదని పార్టీ నిర్ణయించిందని ప్రకటించారు. దీనిపై సోషల్ మీడియాలో 'పీకేకు తన ఓటమి భయం వెంటాడుతోందా?', 'అందరి జాతకం చెప్పే పీకేకు సొంత జాతకం అర్థం కావడం లేదా?' అన్న విమర్శలు వస్తున్నాయి. అయితే, తాను వ్యక్తిగతంగా పోటీ చేయకుండా పార్టీ నిర్మాణం, అభ్యర్థుల విజయంపైనే పూర్తిగా దృష్టి పెడతానని పీకే చెప్పడం వెనుక ఎన్నికల్లో ఓడిపోతే పరువుపోతుందన్న భయం వెంటాడుతుంది కావచ్చు అన్న చర్చ సాగుతోంది.

పీకే దృష్టిలో, తాను ఎక్స్-ఫ్యాక్టర్ కాదు, జన సురాజ్ పార్టీ గెలిచిన సీట్లే ముఖ్యమనే అభిప్రాయాన్ని బలంగా వినిపిస్తున్నారు. బిహార్‌లో మహాగఠ్‌బంధన్ లేదా ఎన్డీయేకు ప్రత్యామ్నాయం లేదన్న అభిప్రాయం కేవలం ఒక అభిప్రాయం మాత్రమే, వాస్తవం కాదని ఆయన వాదిస్తున్నారు. పార్టీ అభ్యర్థులు ఓడిపోతేనే, పార్టీ భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం ఉంది. అందుకే, గెలుపు - ఓటమిని కేవలం పీకే పోటీ చేశాడా లేదా అన్నదానితో ముడిపెట్టకుండా, పార్టీ విజయాన్ని ఒక సమిష్టి కృషికే ఆపాదిస్తున్నారు.

**'పీకే' వ్యూహంలో దాగున్న లక్ష్యం**

పీకే తన జన్ సురాజ్ యాత్ర ద్వారా బిహార్‌లో విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి కీలక సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్తున్నారు. ఆయన ఏ కూటమితోనూ పొత్తు పెట్టుకోబోనని స్పష్టం చేయడం, బిహార్ ఓటర్లు కులం, కుటుంబ పాలనకు భయపడి ఓటు వేసే 30 ఏళ్ల రాజకీయ శకం ముగిసిపోతోందని పేర్కొనడం ద్వారా కొత్త, కులరహిత ప్రత్యామ్నాయంగా జన సురాజ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇతర పార్టీలు తమ అభ్యర్థులను భయపెట్టి నామినేషన్లు విత్‌డ్రా చేయిస్తున్నాయని ఆయన ఆరోపించడం కూడా, తమ పార్టీ బలం పట్ల ఉన్న అపనమ్మకాన్ని సూచిస్తుంది.

మొత్తంగా, బిహార్ రాజకీయాల్లోని పాత తరం (లాలు-నితీష్) నుంచి ప్రజల దృష్టిని మళ్లించి, నూతన తరానికి అండగా నిలబడాలన్నది పీకే ప్రధాన లక్ష్యం నెరవేరేలా కనిపించం లేదు.. బీహార్ లో ఓడిపోతే పరువు పోతుందని.. భవిష్యత్తు ఉండదని.. వ్యూహకర్తగానూ కొనసాగలేనన్న భయం ఆయన మాటల్లో వ్యక్తమవుతోంది.

తన ఎన్నికల విజయాలను ఓటర్ల మనోభావాలను అంచనా వేసి అందించిన వ్యూహకర్త.. సొంతంగా స్థాపించిన పార్టీ విషయంలో ప్రకటించిన 150 %జం% 10 సీట్లు అనే ఈ విపరీతమైన లెక్క బిహార్‌లో ఆయన ఓటమిని ముందే ఒప్పుకున్న చర్చకు దారితీస్తోంది. ఎవరు నెగ్గుతారో .. ఎవరు ఓడుతారో ముందేచెప్పే ప్రశాంత్ కిషోర్ తన జాతకం ఏంటో చెప్పలేకపోతున్నాడా? అన్న డౌట్లు వస్తున్నాయి. అందరి జాతకం చెప్పే ప్రశాంత్ కిషోర్ తన జాతకం ఏంటో అర్థం కాని పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. దేశంలోనే పాపులర్ వ్యూహకర్త.. సొంత బీహార్ లో ఏం 'పీకే'లేకపోతున్నాడా? అన్న విమర్శలు సోషల్ మీడియాలో వస్తున్నాయి.

# హైదరాబాద్ స్కూల్లో విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన నారా భువనేశ్వరి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ పాఠశాలలో ఆమె విద్యార్థులతో సరదాగా గడిపారు. రెండు జట్ల మధ్య మ్యాచ్ కోసం టాస్ వేశారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఆ తర్వాత వారితో కలిసి ఉత్సాహంగా వాలీబాల్ ఆడారు. హైదరాబాద్ సమీపంలోని మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్‌లో ఉన్న ఎన్టీఆర్ కుటీరంలో మూడు రోజుల పాటు జరిగే ఎన్టీఆర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఫెస్ట్ పోటీలు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్‌గా కాకుండా ఒక అమ్మలాంటి వ్యక్తిగా వ్యవహరిస్తున్నానని అన్నారు. తమ ట్రస్ట్ సంపద కోసం కాకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం పాటుపడుతోందని తెలిపారు. దేశానికి సేవ చేసే పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుకునే సమయంలోనే జీవితంపై అవగాహన పెంచుకుని ముందుకు సాగాలని సూచించారు.ఎన్ని అవరోధాలు వచ్చినా వెనక్కి చూడకుండా ముందుకు సాగడమే లక్ష్యంగా విద్యార్థి దశలోనే ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆమె అన్నారు. ఈ క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాదని, మీ భవిష్యత్తు కలలకు వేదిక అని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌లో చదువుకున్న విద్యార్థులు దేశవిదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని, వారు దేశం కోసం పని చేస్తున్నారని తెలిపారు. మీ నమ్మకమే మార్గం సుగమం చేస్తుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, అందుకు తమ ట్రస్ట్ పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రారంభమైన ఈ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీల్లో దాదాపు 40 పాఠశాలలు, కళాశాలలకు చెందిన వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ, జేడీయూ ఇన్నేళ్లేం చేశాయి?

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి విజయం సాధిస్తుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీ ధీమా వ్యక్తం చేశారు. బీహార్‌లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడానికి ముందు ఆమె పాట్నా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఎన్డీయే కూటమి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని విమర్శించారు.

ఎన్డీయే ప్రభుత్వం కోటి ఉద్యోగాల హామీ గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ఇన్నేళ్లు అధికారంలో ఉండి ఎందుకు నెరవేర్చలేదని ఆమె బీజేపీ, జేడీయూలను నిలదీశారు.

**బెగుసరాయ్‌లో తొలి ప్రచార సభలో ప్రియాంక గాంధీ విమర్శలు**

ఎన్నికల్లో గెలుపొందేందుకు ఎన్డీయే ప్రభుత్వం విభజన రాజకీయాలకు పాల్పడుతోందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, బీజేపీ నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేక ఓట్ల చోరీకి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని ఆమె వ్యాఖ్యానించారు.

దేశాభివృద్ధికి బీహార్ ఎంతో తోడ్పడిందని, కానీ రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడి ఉందని ఆమె అన్నారు. బీజేపీ నాయకులు నిత్యం గతం, భవిష్యత్తు గురించే మాట్లాడుతున్నారని, ప్రస్తుతం గురించి మాత్రం మాట్లాడటం లేదని విమర్శించారు. నెహ్రూ, ఇందిరాగాంధీలను విమర్శిస్తున్నారే తప్ప నిరుద్యోగం, వలసల గురించి పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. విభజన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

బీహార్‌లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం లేదని, ప్రతిదీ ఢిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక గాంధీ అన్నారు. ఎన్డీయే పాలనలో పెద్ద ఎత్తున ప్రైవేటీకరణ జరుగుతోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొద్దిమందికే అప్పగించారని ఆరోపించారు.

# కాశీబుగ్గ ఆలయం ప్రభుత్వానికి చెందినది కాదు: దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫ్యాక్ట్ చెక్

శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించారు. ఈ ఘటన పూర్తిగా ఆలయ నిర్వాహకుల వైఫల్యం వల్లే జరిగిందని ఆయన స్పష్టం చేశారు. సదరు ఆలయం ప్రభుత్వ దేవాదాయ శాఖ పరిధిలోనిది కాదని, అది ఒక ప్రైవేట్ దేవాలయమని కీలక విషయాలు వెల్లడించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, "కాశీబుగ్గలోని వెంకటేశ్వర ఆలయాన్ని హరిముకుంద్‌పండా అనే వ్యక్తి తన సొంత నిధులతో, తనకు చెందిన 12 ఎకరాల స్థలంలో నిర్మించారు. ఈ ఆలయం ప్రభుత్వ నిర్వహణలో కానీ, దేవాదాయ శాఖ ఆధీనంలో కానీ లేదు. ఇది పూర్తిగా ఒక ప్రైవేట్ వ్యవహారం" అని వివరించారు.ఆలయ సామర్థ్యానికి మించి భక్తులు రావడం వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని ఆయన తెలిపారు. "ఆలయ సామర్థ్యం కేవలం 2,000 నుంచి 3,000 మంది మాత్రమే. కానీ, శనివారం ఏకాదశి కావడంతో ఒక్కసారిగా దాదాపు 25,000 మంది భక్తులు తరలివచ్చారు. ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నప్పుడు నిర్వాహకులు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. కనీసం ప్రభుత్వానికి లేదా పోలీసులకు కూడా సమాచారం ఇవ్వలేదు. ఈ నిర్లక్ష్యమే తొక్కిసలాటకు దారితీసింది" అని మంత్రి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. మంత్రులు, అధికారులు ఘటనా స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని, క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఆయన వివరించారు.

# ఏపీలో ఈ నెల 3 నుంచి ధాన్యం కొనుగోళ్లు... 48 గంటల్లోనే రైతులకు డబ్బులు

రాష్ట్రంలోని రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నవంబరు 3వ తేదీన ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.ధాన్యం విక్రయించాలనుకునే రైతులు సులభంగా తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ఈసారి వాట్సాప్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి తెలిపారు. రైతులు తమ ఫోన్ నుంచి 7337359375 అనే వాట్సాప్ నంబర్‌కు "%ఎ×%" అని సందేశం పంపడం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని సూచించారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 3,013 రైతు సేవా కేంద్రాలు, 2,061 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేశామని చెప్పారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో సుమారు 10,700 మంది సిబ్బంది పాల్గొంటారని, రైతుల నుంచి ధాన్యం సేకరించిన 24 నుంచి 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లోకి డబ్బు జమ అయ్యేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని భరోసా ఇచ్చారు.గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పేర్కొన్నారు. "నాణ్యమైన గోనె సంచులు ముందుగానే సిద్ధం చేసుకోవాలి. తేమ శాతాన్ని నిర్ధారించే యంత్రాలు, రవాణా సౌకర్యాల విషయంలో సమస్యలు రాకుండా చూడాలి" అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

నవంబర్ 3వ తేదీ సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని ఆరుగొలను గ్రామంలో మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు.

# అమెరికా షట్ డౌన్.. 31 రోజుల్లో రూ. 62 వేల కోట్ల సంపద ఆవిరి

- మొదటి పేజీ తరువాయి

షట్‌డౌన్ ఇలాగే కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై ఏ మేరకు ప్రభావం పడుతుందో కూడా బడ్జెట్ కార్యాలయం అంచనాలు విడుదల చేసింది. ఇప్పటికే షట్‌డౌన్ వల్ల 7 బిలియన్ డాలర్ల మేర సంపద ఆవిరైందని, ఆరు వారాలకు ఇది 11 బిలియన్ డాలర్లు, ఎనిమిది వారాలకు 14 బిలియన్ డాలర్ల మేర ఆర్థిక నష్టం జరుగుతుందని అంచనా వేసింది.ఆర్థిక వ్యవస్థ బలహీనంగా ఉందని, ఈ షట్‌డౌన్ వంటివి ఊహించిన దానికంటే అధిక సమస్యగా పరిణమించవచ్చని మూడీస్ అనలిటిక్స్‌కు చెందిన మార్క్ జాండీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ షట్‌డౌన్ ప్రభావం చిన్నగా ప్రారంభమైనప్పటికీ, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపించవచ్చని కేపీఎంజీ సంస్థలోని చీఫ్ ఎకనమిస్ట్ డయాన్ స్వాంక్ అన్నారు.1981 నుంచి అమెరికా ప్రభుత్వం 15 సార్లు మూతబడింది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న 2018-19 మధ్య 35 రోజుల పాటు మూతబడింది. దేశ చరిత్రలో అది సుదీర్ఘ షట్‌డౌన్‌గా నిలిచింది. ప్రస్తుత షట్‌డౌన్ జాబ్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కాశీబుగ్గ తొక్కిసలాటపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి... రూ.2 లక్షల పరిహారం

- మొదటి పేజీ తరువాయి

బాధాకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన ప్రధాని, బాధితులకు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.ఈ ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ, "ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట అత్యంత బాధాకరం. తమ సన్నిహితులను, కుటుంబసభ్యులను కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా,

ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (%ాపీచీ=ఖీ%) నుంచి రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గాయపడిన వారికి రూ. 50,000 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఆలయంలో జరిగిన ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట, 9 మంది భక్తుల మృతి

- మొదటి పేజీ తరువాయి

అధికారులను ఆదేశించినట్లు చంద్రబాబు తెలిపారు. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని కోరినట్లు వివరించారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కాశీబుగ్గలో తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

- మొదటి పేజీ తరువాయి

ప్రాణనష్టం జరిగిందని... ఇది అత్యంత బాధాకరమని అన్నారు. కాగా, ప్రజావేదిక సభ వేదికగా కాశీబుగ్గ మృతులకు సంతాపంగా రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఆలయ నిర్వాహకులు ముందుగానే పోలీసులకు చెప్పి ఉంటే భక్తులను క్యూలైన్లలో నియంత్రించేందుకు అవకాశం ఉండేదని చంద్రబాబు అన్నారు. ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## బీహార్ లో ఎన్నికల ప్రచారానికి మొంథా తుపాను దెబ్బ

- మొదటి పేజీ తరువాయి

కపోవడంతో హెలికాప్టర్లు ఎగిరే పరిస్థితి లేకపోయింది. దీంతో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ, నటుడు పవన్ సింగ్ వంటి పలువురు కీలక నేతలు తమ ప్రచార కార్యక్రమాలను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. కొందరు నేతలు సభలకు భౌతికంగా హాజరుకాలేకపోయినా, మొబైల్ ఫోన్ల ద్వారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. శనివారం సహర్సాలో జరగాల్సిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ర్యాలీ కూడా రద్దయింది. దీంతో ఆమె బఛ్‌వారా అసెంబ్లీ నియోజకవర్గానికి రోడ్డు మార్గంలో వెళ్లి సభలో పాల్గొన్నారు.

ఈ తుపాను ప్రభావం కేవలం రాజకీయాలకే పరిమితం కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్ పంటలకు, ముఖ్యంగా వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. కోత దశలో ఉన్న పంట దెబ్బతినడంతో దిగుబడిపై ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణ శాఖ ప్రకారం, శనివారం కూడా చాలా జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, ఈదురు గాలులు కొనసాగే అవకాశం ఉంది. అరారియా, కిషన్‌గంజ్, పూర్ణియా ప్రాంతాలకు భారీ వర్ష సూచన జారీ చేశారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రాష్ట్రంలోని చాలా నగరాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. శనివారం బంకాలో అత్యధికంగా 27.4 డిగ్రీల సెల్సియస్, వాల్మీకి నగర్‌లో అత్యల్పంగా 20.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అనవసర ప్రయాణాలు చేయవద్దని పరిపాలన యంత్రాంగం విజ్ఞప్తి చేసింది. ఆదివారం (నవంబర్ 2) నుంచి వాతావరణం క్రమంగా మెరుగుపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## గత ప్రభుత్వ హయాంలో నా ఫ్యామిలీని టార్గెట్ చేశారు

- మొదటి పేజీ తరువాయి

అమరావతిలోని వీఐటీ యూనివర్సిటీ 5వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ కార్యక్రమంలో జస్టిస్ రమణ మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో జరిగిన పరిణామాలను ప్రస్తావించారు. ఆ సమయంలో తనను మాత్రమే కాకుండా, చివరికి తన కుటుంబాన్ని కూడా టార్గెట్ చేశారని, వారిపై క్రిమినల్ కేసులు బనాయించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ, న్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.కాగా, రాజధాని అమరావతి నిర్మాణం రైతుల కష్టం, త్యాగాల పునాదులపై జరుగుతోందని జస్టిస్ రమణ అన్నారు. దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక రాజధాని కోసం ఇంత సుదీర్ఘంగా పోరాటం చేసిన ఘనత అమరావతి రైతులదేనని కొనియాడారు. కష్టకాలంలో న్యాయ వ్యవస్థపై రైతులు నమ్మకం ఉంచినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.శనివారం వీఐటీ యూనివర్సిటీలో 5వ స్నాతకోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జస్టిస్ ఎన్వీ రమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు.

# మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు సీఎం చంద్రబాబు ప్రశంసలు

**కోనసీమ, కృష్ణా జిల్లాల్లో సమర్థవంతమైన సహాయక చర్యలకు గుర్తింపు**

**రామచంద్రపురం, పెన్ పవర్, అక్టోబర్ 1:**మొంథా తుఫాన్ సమయంలో ప్రజలకు అండగా నిలిచి సహాయక చర్యల్లో అగ్రగామిగా నిలిచిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సేవలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా అభినందించారు. ఉండవిల్లిలోని తన స్వగృహంలో శనివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో సీఎం సుభాష్‌ను ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికతో సత్కరించారు.తుఫాన్ సమయంలో కోనసీమ జిల్లాలో సమన్వయక చర్యలు చేపట్టడం, బాధితులను సురక్షిత ప్రదేశాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించడం, అలాగే ఇన్చార్జి మంత్రిగా ఉన్న కృష్ణా జిల్లాలో సమర్థవంతమైన పర్యవేక్షణ చేయడం వంటి అంశాలను సీఎం ప్రత్యేకంగా ప్రశంసించారు.ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉండే నాయకత్వం సుభాష్ చూపారని, ఇలాంటి సేవాభావం రాష్ట్రానికి ఆదర్శమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## కార్తీక వన అన్న సమారాధనలో వడ్డించిన వనిత



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 1.**
స్థానిక సాయిబాబా వారి ఆలయం వద్ద జరిగిన కార్తీక వన అన్న సమారాధన కార్యక్రమంలో మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి తానేటి వనిత నాయకులతో కలిసి పాల్గొన్నారు. అన్న సమారాధన లో పాల్గొన్న భక్తులకు వనిత తన స్వహస్తాలతో వివిధ రకాల ఆహార పదార్థాలను వడ్డించారు. ఇటువంటి కార్యక్రమాలు భక్తి, ముక్తి తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. అందరూ ఒక చోట చేరి ఆహారాన్ని ఆరగించడం వంటివి మనసుకు ఆహారాన్ని కలిగిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి, స్థానిక నాయకులు కూసం మోహన్ రెడ్డి, పోతుల అప్పిరెడ్డి, సాలి వేణు, వింతప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన





**రైతుల సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ కీర్తి**

**కోరుకోండ సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 01:**కోరుకొండ, సీతానగరం మండలాల్లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం పర్యటించారు. రాపాక, మునగాల, శ్రీరంగపట్నం గ్రామాల్లో స్థానిక రైతులు ప్రజలతో ముంపు సమస్యల పై మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ జరిపి ప్రతి సంవత్సరం తుఫాన్ వలన ముంపు ప్రభావిత
మవుతున్న ప్రాంతాలను పరిశీలిం
చారు. ముంపు నివారణ చర్యల పై సమీక్ష ఇరిగేషన్ అధికారులు తొర్రిగడ్డ కూనవరం డ్రెయిన్ లను
వెడల్పుచేసే ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్లు కలెక్టర్ కు వివరించారు. అలాగే 53ట్యాంకుల పనులు చేపట్టవలసిన ఉందని తెలియజేశారు. శ్రీరంగపట్నంలో రైతులతో ముఖాముఖీగా మాట్లాడిన కలెక్టర్ కీర్తి చేకూరి, పంటలకు సంబంధించిన నష్టంపై సవివరంగా ఆరాతీశారు. కలెక్టర్ పర్యటనతో రైతుల్లో నమ్మకం , భరోసా ఇవ్వడం జరిగింది. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పర్యటించి, రైతుల సమస్యలు వినడం ద్వారా కలెక్టర్ కీర్తి చేకూరి రైతుల్లో భరోసా కలిగించారు. విభాగాల సమన్వయంతో ముంపు నివారణ చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నష్ట నివారణ చర్యలు పై అధికారులు రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయసంచాలకులు జె. శశి బిందు మాట్లాడుతూ ప్రస్తుతం పంట పూత దశకు రాలేదని పోలం నుంచి నీరు బయటకు పోయేలా చర్యలు తీసుకుంటే పంట పునరుద్ధరించవచ్చు అని తెలియ చేస్తు పూత దశలో ఉంటే నష్టం అధికంగా ఉండేది అని తెలిపారు. పంట సంరక్షణ పద్ధతులపై రైతులకు మార్గదర్శకత్వం ఇవ్వడానికి సోమవారం శాస్త్రవేత్తల బృందం సందర్శించనుందని వెల్లడించారు.ఈ పర్యటనలో రెవెన్యూ డివిజనల్ అధికారి. ఆర్ కృష్ణ నాయక్, ఇరిగేషన్ డి.ఈ పి. పురుషోత్తం, తాసిల్దార్లు ఎంపీడీవోలు , ఇరిగేషన్ జేఈలు , వ్యవసాయ అధికారులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు సీఎం చంద్రబాబు

**ఎన్టీఆర్ భరోసాతో పేదల బతుకులకు వెలుగు -వాసంశెట్టి సత్యం**



**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 1:**
ప్రతి కుటుంబానికి పెద్ద కుమారునిలా సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నారని, పేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పథకం నిజమైన అండగా నిలుస్తోందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు.శనివారం మంత్రి సుభాష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.కాజులూరు మండలంలోని కోలంక, కుయ్యేరు గ్రామాలు, అలాగే కె.గంగవరం మండలంలోని బాలాంత్రం, పేకేరు గ్రామాల్లో ఆయన అధికారులు, కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.

**పేదల కోసం కోట్ల రూపాయల వ్యయం**

రాష్ట్రవ్యాప్తంగా 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లను వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం అమలు చేస్తున్నట్లు వాసంశెట్టి సత్యం తెలిపారు. మంచానికే పరిమితమైన దివ్యాంగులకు నెలకు రూ.15,000 పింఛన్ అందిస్తున్నామని చెప్పారు.

**సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు**

"ప్రజల విశ్వాసం వమ్ము కాకుండా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసింది" అని సత్యం పేర్కొన్నారు.స్త్రీ శక్తి, తల్లికి వందనం, అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయని తెలిపారు.

**రైతులు, ఆటో డ్రైవర్లకు అండగా ప్రభుత్వం**

జీఎస్టీ రేట్లు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించామని, గత ప్రభుత్వం బకాయిలుగా పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామని తెలిపారు"అన్నదాత సుఖీభవ పథకం కింద 46.85 లక్షల మంది రైతులకు లబ్ధి అందించాం. ఆటో డ్రైవర్ సేవలో పథకం కూడా విజయవంతంగా అమలు చేస్తున్నాం" అని సత్యం వివరించారు.

**వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి**

రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని జీర్ణించుకోలేక వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని సత్యం ఆరోపించారు. "ప్రజల్లో నిజాన్ని చాటిచెప్పి ఆ విషప్రచారాన్ని తిప్పికొట్టాలి" అని కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, టీడీపీ మండల అధ్యక్షులు చావ్వాకుల నారాయణమూర్తి, మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛ భారత్ డైరెక్టర్ సలాది రమేష్, గుబ్బల నాగరాజు, సొసైటీ చైర్మన్ బొండా వెంకట నరసింహ నాయుడు, లకాని చైతన్య కృష్ణ,కాజులూరు ఎంపీడీఓ జె. రాంబాబు, పంచాయతీ సర్పంచ్‌లు కుయ్యేరు పిల్లి కృష్ణమూర్తి, కార్యదర్శి పి.సుబ్బా రాయుడు, కోలంక సర్పంచ్ గుబ్బల మౌనిక, కార్యదర్శి ఎస్. చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పంచాయతీ అవినీతిని తేల్చండి...

**-మంత్రి నిమ్మల రామానాయుడు కి కొక్కిరేణి రవీంద్ర వినతి**



**కూనవరం,పెన్ పవర్,నవంబర్ 1.**కూనవరం పంచాయతీ పరిధిలో జరిగిన అవినీతి తేల్చాలని, అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు కి వేలేరుపాడు పర్యటనలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొక్కెరపాటి రవీంద్ర వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ అవినీతికి సంబంధించి ఆగస్టు నెల 24వ తేదీన అధికారులు వచ్చి సంబంధిత పంచాయతీ ఫైల్ రికార్డును సీజ్ చేసి డి ఎల్ పి ఆఫీస్ కి తీసుకెళ్లి దర్యాప్తు చేసి అవినీతికి పాల్పడ్డ వారికి నోటీసులు ఇచ్చిన నేటికీ చర్యలు లేవని వారిపై తక్షణమే చర్యలు తీసుకొని, అవినీతిని బయట పెట్టాలని కోరారు.పోలవరం నిర్వాసితుల విషయంలో మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మంచి చేస్తున్న ప్రభుత్వానికి అవినీతిపరులకు శిక్షించకపోతే చెడ్డ పేరు వస్తుందని మంత్రికి తెలిపారు. కచ్చితంగా అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారని రవీంద్ర తెలిపారు.



## బుర్రిలంక కాలువలో స్నానాల రేవును ప్రారంభించిన మంత్రి దుర్గేష్

**రాజమహేంద్రవరం పెన్ పవర్, నవంబర్ 1 :** కీ.శే. అన్నందేవుల సూర్యారావు తనయుడు అన్నందేవుల మల్లేశ్వరరావు తన స్వంత నిధులతో తండ్రి జ్ఞాపకార్థం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలోని కడియం మండలం బుర్రిలంకలో నిర్మించిన కాలువ స్నానాల రేవును శనివారం మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. స్థానిక గ్రామస్థులకు ఉపయోగకరంగా ఉండేలా స్నానాల రేవును నిర్మించడం ఆనందించదగ్గ మంత్రి దుర్గేష్ అభినందించారు. ప్రజోపయోగ కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయన సూచించారు.

# ముఖ్యమంత్రి నుంచి తుఫాన్ ఫైటర్ కు ప్రశంస పత్రం



**అవార్డ్ గ్రహీత తూర్పుగోదావరి ఏపీ ఈ పి డి సి ఇంజనీర్ టీ.వి.ఎస్. రామకృష్ణ**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 1:**మొంథా తుఫాన్ సమయంలో విద్యుత్ పునరుద్ధరణలో అత్యుత్తమ సేవలందించిన అధికారులను గుర్తించి ప్రభుత్వం సత్కరించింది. శనివారం అమరావతిలో జరిగిన 'మొంథా సైక్లోన్ ఫైటర్స్ అభినందన కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు.
ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా ఏపీ ఈ పి డి సి కన్స్ట్రక్షన్ విభాగం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ టీ.వి.ఎస్. రామకృష్ణ ముఖ్యమంత్రి నుంచి ప్రశంస పత్రం స్వీకరించారు. మొంథా తుఫాన్ సమయంలో రంగంపేట మండల పరిధిలో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో విశేష నిబద్ధత, సమర్థత ప్రదర్శించినందుకు ఈ గౌరవం దక్కిందని సూపరింటెండింగ్ ఇంజనీర్ కే. తిలక్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఎస్.ఈ కే. తిలక్ కుమార్ తదితరులు ఇంజనీర్ రామకృష్ణను అభినందించారు. తుఫాన్ సమయంలో విధుల పట్ల నిబద్ధత, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం కృషి చేసిన విద్యుత్ సిబ్బందికి వచ్చిన గుర్తింపు జిల్లా కు గర్వకారణమని పేర్కొన్నారు. ఉన్నతాధికా రుల మార్గదర్శకం, సిబ్బంది తోడ్పాటు అందించడం వలన వచ్చిన గుర్తింపు అని రామకృష్ణ తెలిపారు.

# ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు

**రంపచోడవరం, నవంబర్ 1 (పెన్ పవర్):** గిరిజన హక్కుల కోసం పోరాడిన భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని రంపచోడవరం ఐటీడీఏలో ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. స్మరణ్ రాజ్, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బోజ్జిరెడ్డి, డైరెక్టర్ గొర్లె దేబోరా సునీత, ఎస్డీపీఓ సాయి ప్రశాంత్ తదితరులు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, గిరిజన రైతులకు సబ్సిడీపై పవర్ టిల్లర్లు, ఆయిల్ ఇంజన్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర సమరయోధుల వారసులను సత్కరించి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు బాబు రమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, కోసూరి కాశీ విశ్వనాథ్ రెడ్డి ,అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.




## విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై అవగాహన





**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 1:** విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు కాకినాడ ట్రాఫిక్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వెంకటనగర్‌లోని ప్రగతి జూనియర్ కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకం, ఈవ్ టీసింగ్ మరియు సైబర్ నేరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్%-%1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్, ఎస్ఐ బి. శంకర్‌రావు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రమాదాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ముఖ్యంగా 1. మోటార్‌సైకిల్ నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, 2. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, బైక్ స్టంట్స్ వలన జరిగే ప్రమాదాలు నివారించాలి, 3. జీబ్రా లైన్స్ లేని ప్రదేశాల్లో రోడ్డు దాటే విధానం, ట్రాఫిక్ సైన్‌ల ప్రాముఖ్యత వివరించారు, 4. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయరాదు, బస్సుల ఫుట్‌పాత్‌లపై ప్రయాణించ రాదని సూచించారు. సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం, సడన్ డోర్ ఓపెన్ చేయడం వంటి నిర్లక్ష్యాల వల్ల ప్రమాదాలు ఎలా సంభవిస్తాయో విద్యార్థులకు చూపించారు. అలాగే ఈవ్ టీసింగ్, మహిళల భద్రత పై అవగాహన కల్పించడంతో పాటు సైబర్ నేరాల గురించి కూడా వివరించారు. ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్ యాప్స్, ఫేక్ జాబ్స్/వర్క్ ఆఫర్లు, డిజిటల్ అరెస్టుల వంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112, 1930, 1972 నంబర్లకు కాల్ చేయవచ్చని చెప్పారు వివరించారు.

## మొంధ తుఫాన్ బాధితులకు ప్రభుత్వం తరపున నిత్యావసర సరుకుల పంపిణీ



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 1:** మొంధ తుఫాన్ ప్రభావంతో ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామం తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంది. భారీ వర్షాలు, గాలులతో అనేక ఇళ్లు దెబ్బతినగా, పంట పొలాలు జలమయం అయ్యాయి. ఈ నేపథ్యంలో తుఫాన్ బాధితుల కోసం గ్రామంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం బాధితులకు అండగా నిలిచింది. శుక్రవారం ప్రభుత్వం తరపున పునరావాస కేంద్రాలలో నివసిస్తున్న బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలు, తాగునీరు, పాలు మరియు ఇతర అవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు మెర్ల నాగేశ్వరరావు, గూడేల నాగేంద్ర గౌడ్, పల్లెటి నరసింహమూర్తి, అత్తిలి వెంకట్ పాల్గొన్నారు. స్థానిక రేషన్ డీలర్ నాని కూడా పంపిణీ కార్యక్రమంలో సహకరించారు. నాయకులు మాట్లాడుతూ "ప్రజలందరూ ధైర్యంగా ఉండాలి. ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేస్తోంది. పార్టీ తరపున కూడా బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు ముందుంటాం" అని తెలిపారు. పునరావాస కేంద్రాలలో ఉన్న బాధితులు ఈ సందర్భంలో ప్రభుత్వం స్థానిక నాయకుల సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నవంబర్ 25లోపు ఖాళీ స్థలాల యజమానులు పన్ను చెల్లించాలి



- కమిషనర్ సుధాకర్
- పన్ను చెల్లించని స్థలాలను 22(ఎ)లో చేర్చి స్వాధీనం చేసుకుంటాం , హెచ్చరిక

**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 1:** నగర అభివృద్ధి కోసం అన్ని వనరుల ద్వారా ఆదాయాన్ని పెంచి కాకినాడను రాష్ట్రంలో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కాకినాడ మున్సిపల్ కమిషనర్ కె.టి. సుధాకర్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన శానిటేషన్ సర్కిల్%-%1 పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ, వైద్యనగర్ ప్రాంతాలను పర్యటించి, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను పరిశీలించారు. ఈ సందర్భంగా ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. తదుపరి ఎన్ఎఫ్ సిఎల్ రోడ్డులోని కల్వర్ట్‌ను పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ, "నగరంలో పన్నులు చెల్లించని ఖాళీ స్థలాలను ఇప్పటికే గుర్తించాం. ఆ స్థలాల యజమానులు నవంబర్ 25లోపు పన్నులు చెల్లించాలి. గడువు నాటికి చెల్లించకపోతే ఆ స్థలాలను ప్రభుత్వం 22(ఎ) జాబితా లో చేర్చి స్వాధీనం చేసుకుంటాం" అని హెచ్చరించారు. నగరంలోని అనేక ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం వల్ల స్థానిక ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నా యని పేర్కొంటూ, ఆ చెత్తను తొలగించి కాలనీల శుభ్రత, అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డా. పృధ్వి చరణ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# విప్లవ అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయండి




కర్నాకుల వీరాంజనేయులు

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 1:** గోదావరి లోయ విప్లవ ప్రవంతి నాయకుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సందర్భంగా భూమి, భుక్తి, విముక్తి పోరాటాలలో అసువులు బాసిన అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం జగ్గంపేట మండలం రామవరం రంగవల్లినగర్ లో ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టీయూ, పిడిఎస్ యు (వి), ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సంఘాల శ్రేణులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రధాన వక్తగా హాజరయ్యారు. ప్రజా సంఘాల శ్రేణులతో వీరాంజనేయులు అమరవీరుల సంస్మరణ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ పీడిత ప్రజల విముక్తి కోసం చేసిన అమరవీరుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ నాయకులు కొండ దుర్గారావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, జిల్లా నాయకులు కే రామలింగేశ్వర రావు, ఎల్లే సత్తిబాబు, ఏ ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, జిల్లా అధ్యక్షులు మడికి సత్యం, పి డి ఎస్ యు ( వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) జిల్లా కన్వీనర్ డొక్కలూరి సంగీత, రెడ్డి దుర్గాదేవి, చింతపల్లి రత్నం, మహాలక్ష్మి, తదితరులు హాజరయ్యారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం - ఎమ్మెల్యే సత్యప్రభ

- రాచపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ



**ప్రత్తిపాడు, పెన్ పవర్, నవంబర్ 01 :** ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమక్షంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఎవరూ ఆర్థికంగా గానీ, సామాజికంగా గానీ వెనుకబడకూడదు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తున్నాం" అని తెలిపారు. పేదల జీవిత ప్రమాణాలను మెరుగుపరచే దిశగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో మరింత సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టిడిపి, జనసేన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే సత్యప్రభకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదిత్య కళాశాలలో మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన సదస్సు






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 1:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రాజమహేంద్రవరం ఈగల్ టీం సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్యమోహన్ అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులే దేశ భవిష్యత్తుకు రథసారధులని యువత మాదక ద్రవ్యాలు వైపు మళ్లకుండా క్రమశిక్షణతో విద్యనభ్యసించి దేశ పురోభివృద్ధికి. పాటుపడాలన్నారు . మాదకద్రవ్యాలను తరిమికొట్టి జీవితాన్ని క్రమబద్ధీకరించుకోవాటానికి అనేక ఉదాహరణలతో వివరనాత్మకమైన కథనాలతో విద్యార్థులను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ వద్దు బ్రో వద్దు గంజాయి వద్దు వ్యసనం సామూహిక సంకల్పం సమాజం నిర్మాణం అనే నినాదాలతో గల ప్లకార్డు లను ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో సుమారు 300 మంది విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణికుమార్ మాట్లాడుతూ, విద్యార్థులంతా సమాజం నుంచి మాదకద్రవ్యాలను తరిమికొట్టాలని ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఈగల్ టీం ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ కళాశాల ఎన్ఎస్ఎస్ డీన్ డా. జీవీఎస్ నాగేశ్వరరావు, ప్రోగ్రాం ఆఫీసర్ బి విమల, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గంటా దయానంద బాబు పాల్గొన్నారు.

## 'మొంథా' తుఫాన్ ఫైటర్ అవార్డు సీఎం చేతుల మీదుగా అందుకున్న ఎమ్మెల్యే పంతం నానాజీ

తుఫాన్ సమయంలో సైనికుడిలా శ్రమించిన నానాజీని ప్రశంసించిన సీఎం చంద్రబాబు




**కాకినాడ రూరల్, పెన్ పవర్, నవంబర్ 1:** ఇటీవల రాష్ట్రాన్ని వణికించిన 'మొంథా' తుఫాన్ సమయంలో ప్రజల పట్ల చూపిన సేవాస్ఫూర్తిని గుర్తిస్తూ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీకి రాష్ట్ర ప్రభుత్వం లి"మొంథా తుఫాన్ ఫైటర్ అవార్డు"లిను ప్రదానం చేసింది. శనివారం ఉదయం సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన సత్కార కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ఈ అవార్డును అందజేశారు. తుఫాన్ సమయాల్లో అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస శిబిరాల్లో వసతులు కల్పించడం, అవసరమైన సహాయం అందించడం వంటి చర్యల్లో నానాజీ ముందుండి పనిచేశారు. రాత్రింబగళ్లు ఒక సైనికుడిలా ఫీల్డ్‌లో ఉండి ప్రజల పక్కన నిలిచిన నానాజీ సేవలను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు. తన సేవలకు ఈ గుర్తింపు రావడం పట్ల ఎమ్మెల్యే పంతం నానాజీ హర్షం వ్యక్తం చేస్తూ, "ఇది వ్యక్తిగత గౌరవం కాదని, మా మండల ప్రజలందరి కృషికి లభించిన గుర్తింపు" అని పేర్కొన్నారు.

## తుఫాన్ సమయంలో అద్భుత సేవలకు విద్యుత్ శాఖ అధికారులకు లయన్స్ క్లబ్ సన్మానం

★ ప్రజా సేవలో అగ్రగాములైన రత్నలరావు, శ్రీనివాస్, రమణ, అనిల్‌కుమార్‌లకు ఘన సత్కారం



**రామచంద్రపురం, పెన్ పవర్, నవంబర్ 1:** మొంథా తుఫాన్ సమయంలో విద్యుత్ సేవల పునరుద్ధరణలో విశేషంగా శ్రమించిన విద్యుత్ శాఖ రామచంద్రపురం డివిజన్ అధికారులను లయన్స్ క్లబ్ రామచంద్రపురం శాఖ ఘనంగా సన్మానించింది.తుఫాన్ సమయంలో ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు కృషి చేసినందుకు డి.ఇ. కె. రత్నలరావు, ఎ.డి.ఇ. ఎస్. శ్రీనివాస్, ఏ.ఇ. ఎం.వి. రమణ, లైన్‌మన్ ఎన్. అనిల్‌కుమార్ గార్లను లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొండపల్లి విశ్వతేజ, లైన్ గుణ్ణం రామకృష్ణ, లైన్ కొవ్వూరి వంశీ మోహన్ కృష్ణారెడ్డి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. తుఫాన్ విపత్తు సమయంలో విద్యుత్ సిబ్బంది రాత్రింబగళ్లు శ్రమించి ప్రజలకు సేవ చేసిన తీరును లయన్స్ క్లబ్ సభ్యులు ప్రశంసించారు.

## మొంథా తుఫాన్ ఫైటర్లకు సీఎం అభినందనలు

★ సైక్లోన్ సమయంలో ప్రజాసేవలో అగ్రగాములైన వారిని సత్కరించిన సీఎం చంద్రబాబు




**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 1:** మొంథా తుఫాన్ సమయంలో అహర్నిశలు కష్టపడి ప్రజలకు సేవలు అందించిన మొంథా తుఫాన్ ఫైటర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా అభినందనలు తెలిపింది.శనివారం ఉదయం సీఎం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పాల్గొని, తుఫాన్ ఫైటర్లకు సర్టిఫికేట్లు, మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా తుఫాన్ సమయంలో నిరంతరం ఫీల్డ్‌లో పని చేసి సమన్వయక చర్యలు చేపట్టి, ప్రజలకు సహాయక చర్యలు అందించిన వారిని సీఎం ప్రశంసించారు.ప్రత్యేకంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు మొంథా ఫైటర్‌గా గౌరవం పొందారు. తుఫాన్ సమయంలో ఆయన చేసిన సమన్వయక చర్యలు, ప్రజా సేవా కార్యక్రమాలు, సహాయక బృందాల కృషిని సీఎం చంద్రబాబు ప్రశంసిస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.మొంథా తుఫాన్ వంటి విపత్తు సమయంలో సమాజం కోసం సేవ చేయడం గొప్ప విషయం అని సీఎం పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా భావం కొనసాగించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే చిర్రీని కలిసిన మంత్రి నిమ్మల





**జీలుగుమిల్లి ,పెన్ పవర్, నవంబరు 1:** పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నీ బర్రింకలపాడు ఆయన నివాసంలో శనివారం ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కలిశారు. వారికి స్వాగతం పలికి ,అల్పాహారం విందు ఇచ్చి, ఘనంగా సన్మానించారు. పోలవరం ప్రాజెక్టు పనులు పురో గతి, గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధి ,అభివృద్ధి కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు. వేలేరుపాడు మండలంలోని నిర్వాసితులకు పరిహార చెక్కులు అందజేసేందుకు వెళుతూ ఎమ్మెల్యే ని కలిశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ,జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సొసైటీ చైర్ పర్సన్ సరిపల్లి సత్యనారాయణ రాజు, జనసేన నాయకులు సిరి శ్రీను, పద్దం వెంకటకృష్ణ ,కూటమి నాయకులు బుడిపిటి చిరంజీవి ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యం



మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ



గ్రామ కమిటీ సెక్రటరీ వీరా వతుల రాజేంద్రప్రసాద్ , సచివాలయ సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ నాగేశ్వరరావు, మహిళా పోలీస్ జయలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ %ా% వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 1:** రాష్ట్రం యొక్క అభివృద్ధి సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ అన్నారు. శనివారం మండల కేంద్రమైన గంగవరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్న కూడా ప్రతి నెల ఒకటో తారీకు న పెన్షన్ పంపిణీ చేస్తూ వృద్ధులకు వితంతువులు వికలాంగులు కళ్ళల్లో ఆనందంగా ఉండటం చూస్తున్నారని అన్నారు.అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తూ సంక్షేమంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉండేటట్లు మన నాయకులు మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. .ఇటీవల సంభవించిన మెంథా తుఫాన్ సమర్ధవంతంగా ఎదుర్కొని ఎటువంటి ప్రాణ నష్టం కలుగకుండా పునరావాస కేంద్రాలకు,లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చి నిత్య అవసర సరుకులు అందించి ప్రతి బాధితుడికి 1000 రూపాయలు అందించి తుఫాన్ తగ్గిన తరువాత కూడా మరల నిత్య అవసర సరుకులు అందించి వారి ప్రాంతాలకు క్షేమంగా పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం కె దక్కుతుందన్నారు . అలాగే బయనపల్లి లో బిజెపి మండల కమిటీ అధ్యక్షురాలు నీలాలమ్మ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ సారపు సత్యవేణి , గ్రామ కమిటీ అధ్యక్షులు కొమ్మన్న చిన్నారావు ,

## అమలాపురం ఆర్టీసీ నూతన డిపో మేనేజర్‌గా డి.ఎల్.ఎన్. శర్మ బాధ్యతల స్వీకారం



**అమలాపురం రూరల్, పెన్ పవర్, సెప్టెంబర్ 1:** ఏపీఎస్‌ఆర్టీసీ అమలాపురం డిపో నూతన డిపో మేనేజర్‌గా డి.ఎల్.ఎన్. శర్మ శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈయన ఇంతకుముందు ఆర్టీసీ హౌస్/హెడ్ ఆఫీస్, విజయవాడలో అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్)గా విధులు నిర్వహించి, పదోన్నతిపై డిపో మేనేజర్‌గా అమలాపురం డిపోకు బదిలీ అయ్యారు.ఇప్పటివరకు అమలాపురం డిపో ఇన్‌చార్జి మేనేజర్‌గా పనిచేసిన రావులపాలెం డిపో మేనేజర్ వై.వి.యన్. కుమార్ శనివారం నాడు శర్మకు బాధ్యతలు అధికారికంగా అప్పగించారు. తదుపరి శర్మ డిపోలోని అన్ని సెక్షన్లను తనిఖీ చేసి, సిబ్బందితో సమావేశమయ్యారు. “డిపోను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తాను. ప్రయాణికుల సౌకర్యం, సిబ్బంది సంక్షేమం రెండింటినీ సమానంగా ప్రాధాన్యం ఇస్తాను” అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్, అసోసియేషన్ నాయకులు, డిపో సిబ్బంది, హైర్ బస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈదరపల్లిలో పెన్షన్లు పంపిణీ చేసిన కలెక్టర్...





**అమలాపురం రూరల్, పెన్ పవర్,నవంబర్ 01,** ఈదరపల్లి సచివాలయం.. 2లో శనివారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతులమీదుగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో తహశీల్దార్ వాసా ఎస్ దివాకర్,డిప్యూటీ ఎంపిడివో శాస్త్రి,డీఆర్డీఏ జిల్లా అధికారి అన్నపూర్ణ, కార్యదర్శి కోడూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కామనగరువులో శనివారం జాయింట్ కలెక్టర్ టి నిషాంతి పెన్షన్లు పంపిణీ చేశారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పలు ఇళ్లకు తిరిగి ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి రుద్రరాజు ఎస్ఎస్ సూరపరాజు తదితరులు పాల్గొన్నారు...

## మెంతా తుఫాన్ నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయాలి - కౌలు రైతుల సంఘం డిమాండ్

పంట నష్టం అంచనా గడువు వారం రోజులు పొడిగించాలి : వల్లు రాజబాబు



**కాజులూరు, పెన్ పవర్ నవంబర్ 1:** మెంతా తుఫాన్ రైతాంగానికి తీవ్రమైన నష్టం కలిగించిందని, ఈ నష్టాన్ని ప్రభుత్వం తక్షణమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం డిమాండ్ చేసింది.జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు చేదువాడ గ్రామంలో మాట్లాడుతూ “ప్రకృతి రైతులపై పగ తీర్చుకున్నా, ప్రభుత్వం మాత్రం రైతన్నకు అండగా నిలవాలి” అన్నారు. పంట నష్టం 33 శాతం దాటితే ఎకరానికి రూ.6,000 చెల్లిస్తామని, కానీ మిగిలిన పంట కొనుగోలు చేయబోమని చెప్పడం అన్యాయం అని విమర్శించారు.పంట నష్టం అంచనా వేసే గడువు వారం రోజులు పెంచాలని, సాగులో ఉన్న రైతుల పేర్లు తప్పనిసరిగా నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కౌలు కార్డులు లేనివారు ఎక్కువ మంది ఉన్నారని,భూ యజమాను లు మానవత్వంతో వ్యవహరించా లన్నారు.కౌలు రైతుల సమస్యలపై ఇటీవల కాకినాడ కలెక్టర్ సగిలి సన్మోహన్, వ్యవసాయ జేడీ విజయకుమార్‌లను కలసి పిటిషన్ సమర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంజా సూరిబాబు, పెంకే సూర్యనారాయణ రెడ్డి, నరసింహమూర్తి, గంజా కొండా, కురుపుడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దొంగలను పట్టించి పోలీసులకు అప్పగించిన భక్తులు

**ఆత్రేయపురం,పెన్ పవర్ నవంబర్ 1 :** ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రదక్షిణలు చేస్తున్న భక్తుడి వద్ద నుండి ఇద్దరు వ్యక్తులు సెల్‌ఫోన్ దొంగిలించి పారిపోవడానికి యత్నించారు. ఈ దృశ్యాన్ని గమనించిన చుట్టుపక్కల భక్తులు వెంటపడి ఆ ఇద్దరిని పట్టుకొని ఆత్రేయపురం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

ఈ ఘటనపై ఆత్రేయపురం ఎస్.ఐ.ఎస్ రాము కేసు నమోదు చేసి, ఇద్దరు దొంగలను రిమాండ్‌కు తరలించారు.

## కంబాల ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**గోకవరం, పెన్ పవర్,నవంబర్ 01:** గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణత్యాగం చేసిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. స్వతంత్ర సమరయోధుడిగా ప్రజలకు విశేష కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజానగరం బిజెపి మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగ రాజు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, పెద్దాడ వెంకన్న దొర, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, రాయపాటి సత్యనారాయణ, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తటికొండ సురేష్, మళ్ల అధిశేషు, కాకర దుర్గారావు, ధార శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ విభజన అతిక్రమణలపై పార్లమెంట్లో ఏపీ ఎంపీలు ప్రశ్నించకపోవడం శోచనీయం



- మారిన రాజకీయ సమీకరణాల రీత్యా వెనక్కి తగ్గిన పవన్ కళ్యాణ్
- ప్రజల పక్షాన జగన్ అసెంబ్లీకి హాజరు అవ్వాలి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 1 :**రాజ్యాంగ, పార్లమెంట్ నిబంధనలకు విరుద్ధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన లో జరిగిన అతిక్రమణలపై పార్లమెంట్లో ఆంధ్రప్రదేశ్ ఎంపీలు ప్రశ్నించకపోవడం శోచనీయమని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. దేశంలో 1986 లో నవంబర్ ఒకటవ తేదీన 12 రాష్ట్రాలు అవతరించాయని, అవి అవతరణ దినోత్సవాలు జరుపుకుంటయని అన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఏ రోజు నిర్వహించుకుంటున్నామో తెలియని అయోమయ పరిస్థితిలో తెలుగు ప్రజలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ధర్మం చర కమ్యూనిటీ హాల్లో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర విభజన పార్లమెంటు నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా తలుపులు మూసివేసి, మెజారిటీ సభ్యుల ఓటింగ్ లేకుండా జరిగిందన్నారు. అన్యాయపు మార్గాల్లో జరిగిన విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు నష్టపోయారని అన్నారు. విభజన ప్రక్రియ పై న్యాయం కోరుతూ సుప్రీంకోర్టులో సుమారు 100 పైబడి పిటిషన్లు వేశారన్నారు. వాటిలో చాలా మంది ఉపసంహరించుకోగా, తన పిటీషన్ పై వాదనలను జరుగుతున్నాయన్నారు. 2014 విభజన అనంత రం 2017 లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను రాష్ట్ర సచివాలయంలో తాను కలిసి రాష్ట్ర పునర్విభజన చట్టంపై రాష్ట్రానికి వర్తించే ప్రయోజనాలపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరానన్నారు. ఆనాడు లోక సభ, రాజ్యసభల్లోను అన్ని పార్టీల ఎంపీలు విభజనపై మాట్లాడిన ప్రొసీడింగ్స్ రికార్డ్స్ ను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లానని తెలిపారు. అయితే అధికారంలో ఉన్న ఆయన దీనిపై పట్టించుకోలేదన్నారు. ఆ తర్వాత విజయవాడలో ఆనాటి అన్ని రాజకీయ పక్షాలతో, మేధావులతో కలిసి ఆంధ్రప్రదేశ్ విభజనలో జరిగిన అతిక్రమణలపై సమావేశం జరిపామన్నారు. ఆ సమావేశానికి వైసిపి, సిపిఎం పార్టీలు హాజరు కాలేదని, ఆంధ్రప్రదేశ్ కు న్యాయపరంగా రావాల్సిన అంశాలపై చర్చించి కొన్ని తీర్మానాలు ఆమోదించ మన్నారు. ఏ పార్టీ అధికారంలో వచ్చిన పార్లమెంట్లో ఏపీ ఎంపీలందరూ ప్రశ్నించాలని తీర్మానం జరిగిందన్నారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిందని, ఎంపీలు ఎవరు గత ఐదేళ్లు పార్లమెంట్లో ప్రశ్నించలేదని అన్నారు. పార్లమెంట్లో ఓటింగ్ జరగకుండా బిల్లు పాస్ చేయడమన్నది భారతదేశ చరిత్రలో చీకటి రోజుని ఆయన అన్నారు. విజయవాడలో తాను పెట్టిన సమావేశానికి ఆనాడు పవన్ కళ్యాణ్ హాజరయ్యి ఆంధ్రప్రదేశ్ విభజన కు తీసుకున్న అన్ని చర్యలను కులం కుషంగా పరిశీలించారని తనకు ఆయన వల్ల విభజన చట్టానికి న్యాయం జరుగుతుందోమోనని ఆశించానన్నారు .అయితే పవన్ కళ్యాణ్ కూడా తెలుగుదేశం పార్టీతో పొత్తు, అనంతరం అధికారం చేపట్టడం , ఉప ముఖ్యమంత్రి కావడం వంటి కారణాల రీత్యా వెనకంజ వేసినట్లుగా తెలుస్తుందన్నారు. అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ అధికార, ప్రతిపక్ష ఎంపీలు ఈ విభజన అన్యాయాలపై మాట్లాడకపోవడం దారుణమన్నారు. అధికార పక్షం ప్రతిపక్షం కలిసిపోతే జరిగే నష్టం ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ఒక ఉదాహరణ అని అన్నారు. చంద్రబాబు నాయుడు గాని, జగన్ గాని ఆంధ్రప్రదేశ్ విభజనపై పార్లమెంట్లో ప్రశ్నించకపోవడం వారికి ఉన్న ఇబ్బందులు ఏమిటో తెలియదు గానీ, చర్చించకపోవడం వల్ల ప్రజలకు నష్టం కలిగిందన్నారు. తానేమి మోడీకి వ్యతిరేకం గా చంద్రబాబును, జగన్ లను , ఎంపీలను మాట్లాడమని చెప్పడం లేదని, ఉమ్మడి విభజన చట్టం ప్రయోజనాల నిమిత్తం పార్లమెంట్లో ప్రశ్నించాల్సిన స్వేచ్ఛను గుర్తు చేస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన ను 2014లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండు కూడా అన్యాయం చేశాయని అన్నారు. జరిగిన అతిక్రమలపై రాష్ట్ర మొత్తం మీద తాను ఒక్కడినే ఒంటరి పోరాటం చేస్తున్నానని, ఏపీ లో రాజకీయ పార్టీలు గాని, ప్రజా సంఘాలు గాని పోరాటం చేయడం లేదని, కనీసం తన పోరాటానికి మద్దతు కూడా లేదని అన్నారు.

విభజన జరిగి ఎనిమిది సంవత్సరాల అయినప్పటికీ ఆర్టికల్ 110 ప్రకారం శాసన వ్యవస్థలో , ప్రజాస్వామ్యయుతంగా మెజారిటీ అభిప్రాయాలతో కూడిన ఓటింగ్ ప్రక్రియకు తిలోదకాల్ని ఆంధ్రప్రదేశ్ ఎంపీలు ప్రశ్నించకపోవడం అవకాశవాద రాజకీయా లకు పరాకాష్టగా నిలిచాయని అన్నారు.

సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంపై జరుగుతున్న వాజ్యంలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంప్లీడ్ అవ్వడానికి ఆనాడు జగన్ కు రెండేళ్లు పట్టిందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు విభజన ప్రక్రియపై అభిప్రాయాన్ని ఈనాటి వరకు చెప్పలేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో క్యాపిటల్ ఆదాయం హైదరాబాద్ నుంచే 75 శాతమని, విభజనలో ఈ పంపకాలు తీవ్ర ప్రభావం పడుతుందని, అయితే క్యాపిటల్ ఆదాయం నష్టపోయిన విభజిత ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేయలేక పోవడానికి గల అభ్యంతరం ఏమిటని ఆయన అన్నారు. అయితే ఈ వాజ్యయం వల్ల తనకేమీ వ్యక్తిగతంగా ఒరిగేదేమీ లేదని, భవిష్యత్తులో విభజనలు జరిగినప్పుడు చేపట్టవలసిన చర్యలు, అనుసరించవలసిన విధి విధానాలను, కాపాడతాయని తన తాపత్రయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఎంపీలు, కూటమి ప్రభుత్వ పెద్దలు కార్యాచరణకు దిగితే పార్లమెంట్లో చర్చకు అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పనితనం అందరికీ తెలిసిందేనని, ప్రచార పటోలాను పక్కనపెట్టి రాష్ట్ర అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలను రాబట్టడంలోనూ , తుఫానులను నియంత్రణలోనూ చంద్రబాబు అందివేసిన పరిపాలకుడని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావాలంటే విదేశాల చుట్టూ తిరగడం కాదని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా సంపాదించుకుంటే పెట్టుబడుదారులు వారంతట వారే వస్తారని అన్నారు.

**జగన్ అసెంబ్లీకి హాజరు అవ్వాలి :**

పనికిరాని ప్రతిపక్ష హోదా వంకను పక్కన పెట్టి ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు 11 మంది వైసిపి ఎమ్మెల్యేలతో సహా జగన్

అసెంబ్లీకి హాజరయ్యి ప్రజల

ప్రక్షన పోరాటం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతిపక్ష హోదా కావాలని జగన్ అసెంబ్లీకి దూరం అయితే, ప్రజల పట్ల ఆయన చిన్నచూపు చూసినట్లేనని అన్నారు. 2019 2024 మధ్య చంద్రబాబు నాయుడుకు ప్రతిపక్ష హోదా ఆశించకుం డానే అసెంబ్లీకి వెళ్లి ప్రజల పక్షాన పోరాడిన సంగతిని జగన్ గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలు అసెంబ్లీలో ప్రశ్నించకుండా, పోరాడకుండా తన అనుకూల మీడియాలో ప్రశ్నిస్తే సరిపోదని అని ఉండవల్లి అభిప్రాయపడ్డారు. ప్రతిపక్ష హోదాతో సంబంధం లేకుండా ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన వైసిపి పార్టీ అధినేత జగన్ కన్నా, అధికారంలో పాలుపంచుకున్న జనసేన నేత పవన్ కళ్యాణ్ అవసరమైతే ప్రతిపక్ష పాత్ర పోషించడానికి సిద్ధమేనని పవన్ కళ్యాణ్ అనడాన్ని ఉండవల్లి అభినందించారు. మార్గదర్శి చిట్ పండ్ కేసులో ఆర్థిక ఆరోపణలు ఎదుర్కొన్న వ్యవస్థాపకులు రామోజీరావు మృతి చెందడంతో కేసును కొట్టి వేయడం జరిగిందన్నారు. అయితే వ్యాపారంలో కుటుంబ సభ్యుల పాత్ర, ఆరోపణలు లేవని గాని కోర్టు చెప్పలేదన్నారు. 45 ఎస్ నిబంధనలు అతిక్రమించిన దానిపై ఆర్.బి.ఐ ఆర్బీఐ సవాల్ చేయాలన్నారు. ఈ సమావేశంలో అల్లు బాబి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచండి: ఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,నవంబర్ 01:** తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డీ,ఎస్సీ 2025, ప్రభుత్వ నూతన ఉపాధ్యాయులు 29, మంది ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే నీ కలిశారు ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే బొలిశెట్టి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలపై ప్రజల విశ్వాసం పెంచాలని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఉపాధ్యాయులను కోరారు. డీఎస్సీ ఉద్యోగ నియామకాలు పొందిన నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి శనివారం తన కార్యాలయంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నియామకాలు చేపట్టిందని, ఉపాధ్యాయులు అందరూ ప్రభుత్వ ఆశయాలు నెరవేర్చాలని కోరారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరగటం లేదని ఈ విషయం గురించి ఆలోచించాలని కోరారు. ఆయా గ్రామ సర్పంచులు, పెద్దలు అందరితో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించే విధంగా తల్లిదండ్రులకు విశ్వాసం కల్పించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల విశ్వాసం పెరిగితే ఉపాధ్యాయ ఉద్యోగాల సంఖ్య పెరుగుతుందని, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

%వీవశీ జ% హనుమ, %జూఎని% జ్యోతి, ఉప విద్యాశాఖ అధికారి, కేఎస్ రామాంజనేయులు, క్లస్టర్ హెడ్మాస్టర్లు బ్రహ్మం, కృష్ణారావు, నియోజకవర్గస్థాయి మల్లికార్జున్, పుల్ల బాబి, చాపల రమేష్, తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ కృష్ణారెడ్డి



**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 1:**స్థానిక మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నారెడ్డి మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో కోతులు బెడద ఎక్కువగా ఉందని దీనివల్ల విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని ఆయన వివరించారు. ఈ విషయమై అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## విద్యార్థుల్లో రచనాశక్తిని పెంచాలి-పరస రాధాకృష్ణ




**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 1:**పాఠశాల స్తాయినుంచే విద్యార్థుల్లో రచనాశక్తిని పెంచడంపై విద్యాసంస్థలు దృష్టిని సారించాలని రచయిత, పత్రికా సంపాదకుడు పరస రాధాకృష్ణ పేర్కొన్నారు. .ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా తాళ్లపూడి సెయింట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శనివారం తెలుగు భాషా ప్రావీణ్యం అనే విన్నూత్న కార్యక్రమంలో పరస రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ పిల్లలకి అర్థమయ్యేలా పాటలు, కవితలు వినిపించారు. అప్పటికప్పుడు ఒక కథను పిల్లలచేత చెప్పించి ప్రోత్సాహాన్ని అందించారు. చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులను రాధాకృష్ణ సత్కరించారు. తెలుగు భాషకు ఎనలేని సేవను చేసిన మహనీయుల గురించి పిల్లలు చేసిన ప్రసంగాలు, పిల్లల వేషధారణలు, నాట్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. అనంతరం రాధాకృష్ణను సత్కరించారు. కార్యక్రమంలో సెయింట్ యూజిన్ ప్రిన్సిపాల్ జాన్ బ్రిట్టో, వైస్ ప్రిన్సిపాల్ ఆరోన్, కరస్పాండెంట్ జాన్ కిషోర్, ఉపాధ్యాయులు మురళి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 03, సోమవారం కాకినాడలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం..

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 1:**ఈ నెల 03న కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో నవంబర్ నెల 03వ తేదీ సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడంజరుగుతుందన్నారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలే ని అర్జిదారులు, వారి యొక్కఅర్జీలనులి%వీవవనీశీయిఎ.ఖజూ.ౖశీజ.అఅ%లి వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.అర్జీ దార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి ఆలయంలో భక్తి కార్యక్రమాలు






**ఆత్రేయపురం,పెన్ పవర్ నవంబర్ 1 :**ర్యాలి గ్రామంలోని పురాతన శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి దేవస్థానంలో శనివారం భక్తి కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. స్వామి వారి మేలుకొలుపు సేవతో ప్రారంభమైన విశిష్ట పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు వానపల్లి శేషాచార్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.గ్రామస్థుల ఆధ్వర్యంలో లలితా పారాయణదారులు లలితా సహస్రనామ, మణిద్వీప పారాయణలు నిర్వహించారు. కార్తీకమాసంలోని ఏకాదశి సందర్భంగా 108, 104 నోడల్ ఆఫీసరు శ్రీమతి రామలక్ష్మి స్వామివారిని దర్శించుకొని ఆశీర్వచనం పొందారు.

ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి అత్తిలి వాస్తవ్యులు అనంతపల్లి రాంబాబు%-%సీతమహాలక్ష్మి దంపతులు, 5116 రూ,తాడేపల్లిగూడెం నికి ఇమంది కోదండరామప్రసాద్%-%నాగ మల్లేశ్వరి దంపతులు చెరో రూ.5,116 విరాళం అందజేశారు. దాతలకు ఆలయ కార్యనిర్వాహణాధికారి వి. వెంకటరమణమూర్తి స్వామి వారి చిత్రపటం, దేవాలయ చరిత్ర పుస్తకం, శేష వస్త్రంతో సత్కరించారు.

## గూడెంలో వేదపాఠశాల ప్రారంభం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,నవంబర్01.** స్థానిక కొబ్బరి తోటలో శంకరమఠం ఆధ్వర్యంలో వేద పాఠశాలను శనివారం ప్రారంభించారు. శంకర మఠం నిర్వాహకుడు వేమూరి రామం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడెంలో వేద పాఠశాల ప్రారంభించడం ఎంతో శుభకరమని అన్నారు.వేద మంత్రోచ్చారణలతో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు. పాఠశాల నిర్వాహకుడు వేమూరి రామం మాట్లాడుతూ శృంగేరి మఠం సంప్రదాయాలను అనుసరిస్తూ తాడేపల్లిగూడెం లో శంకర మఠం లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇక్కడ నిర్మించిన ముముక్షు భావనంలో వేదాధ్యయనం జరుగుతుందని తెలిపారు. ఈ వేద పాఠశాల గురుకులంలో 8సంవత్సరాల వయసు బాలురను చేర్చుకుంటామని 12 సంవత్సరాల శిక్షణ ఇస్తామని వివరించారు.సనాతన వేద సంస్కృతి పరిరక్షణ లక్ష్యంగా శంకరమఠం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని రామం తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో తాడేపల్లిగూడెం బిజెపి ఇంచార్జి ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి, చేపల రమేష్, పుల్ల బాబి, మద్దాల మణికుమార్, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, గొర్రెల శ్రీధర్,గరికపాటి బాపయ్య శర్మ, ఆడిటర్ రమణ,మండా పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు బంగాళదుంపలు,
# ఉల్లిపాయలు పంపిణీ

- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సహాయక చర్యలు
- మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్



**రామచంద్రపురం, పెన్ పవర్, నవంబర్ 1:** మొంతా తుఫాన్ బాధితుల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆహార పదార్థాలను పునరావాస కేంద్రాలకు పంపిణీ చేసింది.వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 2,712 కిలోల ఉల్లిపాయలు, 2,712 కిలోల బంగాళదుంపలను పంపిణీ చేయాలని నిర్ణయించారు.ఈ మేరకు ప్రభుత్వంచే అందిన ఉల్లిపాయలు, బంగాళదుంపలను ద్రాక్షారామం మార్కెట్ యార్డ్ నుండి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ ఆధ్వర్యంలో కే. గంగవరం, రామచంద్రపురం రూరల్ మండలాల పునరావాస కేంద్రాలకు ఈ రోజు పంపించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దడాల నాగేశ్వరి నాగార్జున, సభ్యులు నారపరెడ్డి బలరాం, జక్కంపూడి బాబులు,సలాది పుష్పవతి, విజయ భాస్కర్,చిన్ని కృష్ణ, రాఘవేంద్ర, వల్లు అర్జున్ రావు, రెడ్డి శేషారావు తదితరులు పాల్గొన్నారు

# ఎటపాక మండలం ముంపు జాబితాలో ఉందా లేదా....?

- అధికారులు స్పష్టత ఇవ్వాలి..
- పోలవరం నిర్వాసితుల జేఏసీ డిమాండ్...



**ఎటపాక,పెన్ పవర్,నవంబర్ 1:**పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సర్వం కోల్పోతూ... నిర్వాసితులుగా మిగులుతున్న ఎటపాక మండల గ్రామాలకు పోలవరం ప్యాకేజీ ఉందా లేదా అనే సమస్య ప్రజల్లో ఒక ప్రశ్నార్థకంగా మారింది,ఈ సమస్యపై ఎటపాక మండల అఖిలపక్ష నాయకులు జేఏసీగా ఏర్పడి ఎటపాకలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు, సమావేశము ముఖ్య ఉద్దేశం.. ఎటపాక మండలం ముంపు జాబితాలో ఉందా లేదా... లేనట్లయితే ఆంధ్ర తెలంగాణ విడిపోక ముందు ఏ విధంగా భద్రాచలంలో కలిసి ఉందో అదే విధంగా కొనసాగించాలని డిమాండ్, ఇట్టి విషయంపై జేఏసీ నాయకులు పూసం రాఘవయ్య మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయిన నాటి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏడు మండలాలను విలీనం చేశారు, ఈ ఏడు మండలాలు పోలవరం ముంపు గ్రామాలుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కొన్ని గ్రామాలను 41.5 కౌంటర్ లెవెల్ లో తీసుకొని ఆ గ్రామాలకు పోలవరం ప్యాకేజీ ప్రకటించడం జరిగింది, కానీ రాష్ట్ర ప్రభుత్వం 41.5 కౌంటర్ లెవల్లో తీసుకున్న గ్రామాలే కాకుండా గోదావరి తీర కొన్ని గ్రామాలు గోదావరి వరదలు వస్తే కాంటూర్ లెవెల్ తో సంబంధం లేకుండా కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి, ఈ సమస్యపై అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్న కూడా ఎటువంటి ప్రయోజనం లేనేలేదు,నిర్వాసిత ప్రజల సమస్యలు అధికారులకు తెలియజేయడానికి జిల్లా కేంద్రంకు డివిజన్ కేంద్రానికి వెళ్లాలంటే వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుంది, నిర్వాసిత మండలం అయిన ఎటపాక మండలాన్ని పోలవరం ముంపు మండలంగా ప్రకటించి నిర్వాసితులకు సరియైన న్యాయం చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు, అదేవిధంగా ఎటపాక మండలం ఏ కాంటూరు లెవెల్ లో ఉంది అని ప్రాజెక్ట్ అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు, ఒకవేళ నిర్వాసితులకు న్యాయం చేయని పక్షంలో గతంలో భద్రాచలంలో ఉన్న ఎటపాక మండలాన్ని యధావిధిగా భద్రాచలంలో జేఏసీ నాయకులు ప్రభుత్వ ని డిమాండ్ చేశారు, మున్ముందు రోజుల్లో ఈ సమస్యపై అఖిలపక్ష నాయకులు పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో తానికొండ వాసు, గొల్లపల్లి శివ బాబు,కంటే రాజు, సున్నం బొజ్జయ్య దొర, జుట్టు పాక బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా జే శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



**కరప, పెన్ పవర్, నవంబర్ 1:** కరప మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా జటవల్లభుల శ్రీనివాస్ శనివారం బాధ్యతలను చేపట్టారు. కాకినాడ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏఓగా పనిచేస్తూ ప్రమోషన్ లో శ్రీనివాస్ ని కరపకు నియమించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎమ్మెల్యే పంతం నానాజీ సూచన మేరకు ప్రభుత్వం ప్రజలకు అందేంచే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని ఎంపీడీవో వెల్లడించారు. కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, కూటమి నాయకులు ఎంపీడీవోను కలిసి అభినందనలు తెలిపారు.

# దిగంవత మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు కాస్యం విగ్రహం  ఆవిష్కరణ.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,నవంబర్ 01.** కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, మాణిక్యాలరావు కుమార్తె సింధు గట్టిం, నవీన్ గట్టిం, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్బొలిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ పైడికొండల మాణిక్యాలరావు తో తనకున్న ఆత్మీయ కుటుంబ బాంధవ్యాలను అందం అనుబంధాల గురించి వివరించారు. మాణిక్యాలరావు 2014లో అసెంబ్లీకి పోటీ చేసి మంత్రి అయిన సందర్భంలో పొత్తు కారణంగా నీకు ఎన్నికలలో అవకాశం రాలేదని, తదుపరి మంచి అవకాశం వస్తుందని ఆయన అనేకసార్లు చెబుతూ ఉండేవారన్నారు. మాణిక్యాలరావుకు టికెట్ వచ్చినప్పుడు కొంతమంది ఏ విధంగా అల్లరి చేశారో ఈ ఎన్నికల్లో తణుకు ఎంపీ టికెట్ వచ్చినప్పుడు డబ్బు లేదని ఎలా గెలుస్తారు అంటూ కొందరు అల్లరి చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసే తమ విజయానికి కృషి చేశారని తెలిపారు. ఆయన స్నేహపూర్వక ఆశీస్సులు కారణంగానే తాను కేంద్రమంత్రి కాగలిగానని భావిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువరానిదన్నారు. తమ విజయంలో ప్రస్తుత ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన కృషిని కొనియాడారు. సభాధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంత స్వరూపాన్ని మార్చివేసి ఎంతో అభివృద్ధి చేసిన మహనీయుడు పైడికొండల మాణిక్యాలరావు అని నివాళు లర్పించారు. జాతీయ సాంకేతిక విద్యాలయం ( ఎన్ ఐ టి ) సాధన కోసం పెద్ద ఎత్తున చేసిన పోరాటం మర్చిపోలేమన్నారు. కొంతమంది ఇదే ప్రదేశంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని ఒత్తిడి చేశారని, నెట్టు ఏర్పాటు అయ్యాక ప్రత్యామ్నాయ ప్రదేశంలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తామని అప్పుడు మాట ఇచ్చిన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కృషితో ఇక్కడ విమానాశ్రయం మంజూరు అయిందని వివరించారు. ఈ ప్రాంతానికి రాష్ట్రానికి ఎంతో సేవ చేసిన పైడికొండల మాణిక్యాలరావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గతంలో వారి కుటుంబ సభ్యులు నాయకులు ప్రయత్నించిన అప్పటి ప్రభుత్వంలో సాధ్యం కాలేదు అన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత పైడికొండల కుటుంబ సభ్యులు తనను కలిసినప్పుడు మాణిక్యాలరావు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని విధాల సహకరిస్తానని తెలిపినట్టు చెప్పారు. ఈనాటికి ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోగలిగామని అన్నారు. ఆయన ఆశయాలు సాధనకు అందరు కృషి చేయాలి అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ దివంగత మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు స్ఫూర్తితో తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ఆయన బాటలోనే రాజకీయంగా తన వంతు సేవలందిస్తున్నారని ఆయన మరణం తీరని లోటని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్ఐటి సాధనకు మాణిక్యాలరావు చేసిన కృషి ఆదర్శనీయమన్నారు. ఆయనతో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని వివరించారు. రాష్ట్ర భవన నిర్మాణ కార్మికులు ఇతర కార్మికుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా అసామాన్య స్థాయికి ఎదిగిన గొప్ప నాయకుడు మాణిక్యాల రావు అని కొనియాడారు. తాడేపల్లిగూడెంలో ఎన్ఐటి ఏర్పాటుకు ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఆయన లేకపోవడం ఈ ప్రాంతానికి రాష్ట్రానికి తీరనిలోటని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు పృథ్వీరాజ్(విశాఖపట్నం) మాట్లాడుతూ అతి సామాన్యుడైన మాణిక్యాలరావు అసమాన్య నాయకుడిగా ఎదగాలని పేర్కొన్నారు. ఆయన ఉన్నత వ్యక్తిత్వం తమ అనుబంధాన్ని పెంపొందించింది అన్నారు. పార్టీ నాయకుడిగా, మంత్రిగా ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవ ఆదర్శనీయమన్నారు. బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కోడూరు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా మాణిక్యాలరావుతో ఉన్న స్నేహాన్ని అనుబంధాన్ని వివరించారు. ఆయన ముక్కుసూటి గా ఉండేవారని కొన్ని సందర్భాల్లో ముక్కోపిగా ఉండేవారని తెలిపారు. పార్టీలో సుదీర్ఘకాలం కలిసి పనిచేశామని ఎమ్మెల్యేగా మంత్రిగా మాణిక్యాలరావు చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. బిజెపి ఏలూరు జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ రాజకీయంలో మాణిక్యాలరావు తనకు మార్గదర్శగా ఉండేవారని, ఆయన చేసిన సేవలు ఆదర్శం నీయమన్నారు. బిజెపి జిల్లా పూర్వ అధ్యక్షులు నార్ని తాతాజీ మాట్లాడుతూ బీజేపీ నాయకుడిగా, ఎమ్మెల్యేగా మంత్రిగా పైడికొండల మాణిక్యాలరావు చేసిన సేవలు మరెవరు అని అన్నారు. అభివృద్ధి లక్ష్యంగా ఆయన పనిచేశారన్నారు.బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్రి ప్రభాకర్ బాలాజీ మాట్లాడుతూ తమ మధ్య ఉన్న అనుబంధాన్ని వివరించారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీప్రసన్న సాలగ్రామ,బిజెపి ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ ఉన్నమట్ల కబర్థి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, తెలుగుదేశం సీనియర్ నాయకులు పసలు అచ్యుతం, జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, తదితరులు మాట్లాడారు. . బిజెపి శ్రీ కాళహస్తి అసెంబ్లీ ఇన్ చార్జి కోలా ఆనంద్ కుమార్, బిజెపి జిల్లా నాయకులు గట్టు మాణిక్యాలరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచిమర్తి నాగేశ్వరరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్, పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్, డాక్టర్ పృధ్వి, అయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర రైతు నాయకులు కర్రి సీతారామయ్య, బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు నిర్మల కిషోర్, నర్సాపురం పార్లమెంట్ ఇన్చార్జి పేరిచర్ల సుభాష్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట గంగరాజు, జక్కంపూడి కుమార్, ఉంగుటూరు నియోజకవర్గ ఇన్చార్జి శరణాల మాలతీ రాణి, ఉంగుటూరు మండల బిజెపి అధ్యక్షురాలు అడపా శోభారాణి, బిజెపి నాయకులు పసుపులేటి వెంకట రామారావు, నరిసే సోమేశ్వరరావు, తాడేపల్లిగూడెం బిజెపి రూరల్ అధ్యక్షులు సమయంవంతులు కాశి, పడమరవిప్పర్రు సొసైటీ అధ్యక్షులు పసుపులేటి అమ్మిరాజు, పెంటపాడు మండల అధ్యక్షుడు ఇమ్మంది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మార్నీడి బాబ్జి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు కార్యకర్తలు, వివిధ జిల్లాల నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వచ్చే పుష్కరాలు నాటికి బిక్షాటన  లేని నగరంగా తీర్చిదిద్దాలి



### బిక్షకులు అన్నా క్యాంటీన్లో భోజనం చేస్తే బిల్లు చెల్లిస్తా
### కూటమి ప్రభుత్వం పంటలకు భీమా పథకం అమలు చేయాలి
### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి. కే.వీ. రెడ్డి విజ్ఞప్తి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 1** వచ్చే పుష్కరాలు నాటికి రాజమహేంద్రవరాన్ని బిక్షకులు, బిక్షాటన లేని నగరంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ కే విశ్వేశ్వర రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బిక్షాటనను రద్దు చేస్తూ జి ఓ విడుదల చేయడం అభినందనీయమన్నారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న బిక్షకులు, అనాధలకు తగిన పునరావాస వసతులు కల్పించాల్సిన అవసరత ఉందన్నారు. నిజమైన బిక్షకులకు తాను నగరంలోని అన్నా క్యాంటీన్లో భోజన సౌకర్యం కల్పిస్తామని, అందుకు ఖర్చుయే బిల్లు తానే చెల్లిస్తానని టి కే తెలిపారు. స్థానిక గౌతమి జీవకారుణ్య సంఘానికి 19 ఎకరాల స్థలం ఉందని, అందులో బిక్షవ్వులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి మౌలిక వసూలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బిచ్చగాళ్లకు టిఫిన్లు,భోజనాలు పెట్టి ఫోటోలకు, వీడియోలు కు రిల్స్ తీసుకోవడం ఫ్యాషన్ గా మారిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. యాచకుల ముసుగులో ఉన్న అసాంఘిక శక్తులను వేరి వేయాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందన్నారు. పుష్కరాలు నాటికి గోదావరిని కలుషితాన్ని పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు చర్యలు ప్రభుత్వం వేగవంతం చేయాలని, భక్తులకు, ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందించాలన్నారు.

**పంటల భీమా పథకం అమలు చేయాలి**

రాష్ట్రంలో ప్రభుత్వం పంటలు భీమా పథకాన్ని అమలు చేయాలని, తుఫాన్లకు, ప్రకృతి వైపరీత్యాలకు నష్టమైన పంటలకు రైతులకు పరిహారం అందేదన్నారు. మొంత తుఫాను వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతగ్గించాలని, ఆయన పరివారము సమర్థవంతంగా పనిచేశారని నష్టాన్ని తగ్గించారని వారి కృషిని అభినందించారు. సమావేశంలో మార్టిన్ లూథర్, జెటి రామారావు, బిల్డర్ బాబి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**ఆత్రేయపురం,పెన్ పవర్ నవంబర్ 1** :ఆత్రేయపురం మండలం రాజువరం గ్రామానికి చెందిన తిరుమలనాదుని సోమరాజు (50) అనే రైతు అప్పుల భారాన్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అక్టోబర్ 30న పురుగుల మందు తాగిన ఆయనను కుటుంబ సభ్యులు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.

ఈ ఘటనపై ఆత్రేయపురం ఎస్.హెచ్.ఓ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏలేశ్వరంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 1:** వైసీపీ శ్రేణులు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి వైసిపి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకుడు శిడగం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మద్రాస్ ప్రెసిడెన్సీలో అంతర్భాగమైన ఆంధ్రులు, తెలుగు ప్రాంతాలు వివక్షతకు గురయ్యేవని, అన్యాయాన్ని సహించలేని పొట్టి శ్రీరాములు తెలుగు మాట్లాడే ఆంధ్రుల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడన్నారు. ఆయన త్యాగ ఫలితమే 1953లో ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించింది అన్నారు. ఈ కార్యక్రమంలో బదిరెడ్డి గోవిందు, సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, కోరాడ ప్రసాద్, వాగు బలరాం, పైల విజయ్,పట్టా సుబ్బారావు, ఏలేశ్వరం ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

అలాగే స్థానిక ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం, అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ గొల్లపూడి త్రిమూర్తులు ఘనంగా నిర్వహించారు.ముందుగా నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్లు అలమండ చలమయ్య , బొదిరెడ్డి గోపాలకృష్ణ లు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జయంతి రోజునే ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరుపుకోవడం మన అదృష్టమని,పొట్టి శ్రీరాములు 58రోజులు అమర నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకుని వచ్చిన మహానుభావుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మూది నారాయణస్వామి, గొల్లపూడి త్రిమూర్తులు, వాగు రాజేష్,చిక్కాల లక్ష్మణరావు,వాగు కామేశ్వరరావు, గ్రంధి కృష్ణ,రత్నాజీ, గొల్లపూడి సత్యనారాయణ,జి. సత్తిబాబు,ముప్వ మూర్తి,జి నరేష్ తదితర ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తుఫాను బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 1** రాష్ట్ర ప్రభుత్వం విపత్తు సమయంలో ప్రజల పట్ల ఆదరణ గా వ్యవహరిస్తుందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు.మొంథా తుఫాను ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున సహాయంగా నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. శనివారం స్థానిక ఆల్కాట్ గార్డెన్స్ ప్రాంతంలోని 83వ చౌక ధరల దుకాణం వద్ద, తుఫాను కారణంగా పునరావాస కేంద్రాల్లో ఉన్న 28 కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ , సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ప్రజల కోసం నిబద్ధతతో కృషి చేస్తున్నారన్నారు. కాతేరు, ధవళేశ్వరం, హుకుంపేట, వేమగిరి ప్రాంతాల్లోని ముంపు బాధిత కుటుంబాలందరికీ నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో 28 కుటుంబాల్లో 16 మంది మాత్రమే మత్స్యకారులుగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, మత్స్యశాఖ వద్ద నమోదు చేసుకోవాలన్నారు. తద్వారా విపత్తుల సమయంలో ప్రభుత్వ పరిహార పథకాలకు అర్హులు అవుతారని సూచించారు.

మత్స్యకారులకు 50 కేజీల బియ్యం, ఇతరులకు 25 కేజీల బియ్యం, పామాయిల్, కందిపప్పు, పంచదార, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు వంటి ఆరు రకాల నిత్యావసర సరుకులు అందజేశారు. ఉపాధి కోల్పోయిన వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పాపారావు, డీటీ పౌర సరఫరా అధికారి నాగలక్ష్మి, ఇతర అధికారులు, రొంపిచర్ల ఆంటోనీ ,కక్కల రమేష్, చిట్టి మాని శ్రీను ,బొంతు ప్రసాద్, పాలిక రమణ, కేత అప్పారావు, కట్ట చిన్నారావు ,బొంతు కోట పీత వంశీ స్థానిక ప్రజాప్రతినిధులు మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలి





**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 1:** స్థానిక కాపు కల్యాణ మండపంలో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా రెండవ మహాసభలు శనివారం జరిగాయి. శ్రీ వినాయక రావులమ్మ తల్లి తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బోరా సత్తిబాబు జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. శ్రీ వినాయక రావులమ్మ తల్లి సంఘం అధ్యక్షులు కొల్లి సత్తిబాబు మహాసభ అధ్యక్ష వర్గాన్ని ఆహ్వానించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ మహాసభల ప్రాంగణాన్ని సందర్శించి కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటుందని, మీ డిమాండ్లు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వర్రావు గత మూడు ఏళ్లలో జరిగిన కార్యక్రమాల వివరాలను మహాసభ ప్రతినిధుల ముందు ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మహాసభ జయప్రదానికి హాలు, భోజనాలు ఏర్పాటు చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సహకరించిన జగ్గంపేట ప్రజానీకానికి, నాయకులకు, వ్యాపారస్తులకు శ్రీ రావులమ్మ తల్లి తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నవంబర్ 20వ తేదీన కాకినాడ కలెక్టరేట్ వద్ద భారీ జన సమీకరణతో ధర్నా నిర్వహించాలని పాల్గొన్న కార్మిక సంఘాల నాయకత్వానికి పిలుపునిచ్చారు. అనంతరం నూతన జిల్లా గౌరవ అధ్యక్షులుగా గడిగట్ల సత్తిబాబు, గౌరవ సలహాదారిగా కరణం విశ్వనాథం, జిల్లా అధ్యక్షులుగా నిట్ల శ్రీను, కార్యనిర్వాహక అధ్యక్షులుగా చెక్కల రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రొంగల ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, జీవ, సహాయ కార్యదర్శులు పప్పుల వీరబాబు, కొల్లి సత్తిబాబు, జిల్లా కోశాధికారిగా నందేశ్వరరావు, కమిటీ సభ్యులుగా లోవబాబు, కే. వీరబాబు, ఆనందరావు, శ్రీనివాసరెడ్డి, రమణ, సత్యనారాయణ, స్వామి, రాము, శ్రీరం సత్తిబాబు, తాటిశెట్టి గంగ, దుర్గాప్రసాద్ తదితరులను ఎన్నుకున్నారు.

## మానవత్వం చాటుకున్న గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవా సంస్థ



**గుండె వ్యాధిగ్రస్తుడికి 70 వేల ఆర్థిక సాయం**

**కొత్తపేట,పెన్ పవర్ నవంబర్ 1 :**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి గ్రామ శివారులోని కొప్పిశెట్టి వారి పాలెం గ్రామానికి చెందిన ముషిని శ్రీనివాస్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవా సంస్థ సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, ఆయన వైద్య చికిత్స కోసం రూ.70,000 ఆర్థిక సాయం అందించారు.ఈ సాయాన్ని వక్కలంక గ్రామ సర్పంచ్ వాసంశెట్టి పెదబాబు, కొత్తపేట నియోజకవర్గ టీడీపీ యువనాయకుడు బొక్కా ప్రసాద్ చేతుల మీదుగా లబ్ధిదారుడికి అందజేశారు.కులమతాలకు అతీతంగా, ఆపదలో ఉన్న నిరుపేదలకు సహాయం చేస్తూ మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్న గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవా సంస్థ చేసిన ఈ సహాయం ముషిని శ్రీనివాస్ కుటుంబానికి ఆశాకిరణంగా మారిందని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అకౌంటెంట్ గుబ్బల శ్రీనివాస్, సభ్యులు డా. కుడిపూడి రాంబాబు, కోట నాగరాజు, బైరిశెట్టి వెంకటరమణ, పిల్లి రమేష్, పిల్లి సూరిబాబు, పితాని శంకర్, కముజు వరప్రసాద్, ఇళ్లపల్లంశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## కౌమార దశ బాలికలకు ఆత్మరక్షణపై విద్యా బోధన





**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 1:** కౌమార దశ బాలికలకు ఆత్మరక్షణ విద్యా బోధన తరగతులు కోనసీమ, కాకినాడ జిల్లాల్లో నవంబర్ 1వ తేదీ నుండి డిసెంబర్ 31 వరకు నిర్వహిస్తామని ఇంచార్జ్ తాండ్రోతు వీర వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జగ్గంపేట ప్రభుత్వ హైస్కూల్ లో హెచ్ఎం, పి.ఈ.టి నాగమణి, రామవరం హైస్కూల్ లో హెచ్ఎం కె.నాగరాజు, ఎం రాఘవ్, గొల్లగుంటలో హెచ్ఎం ధర్మరాజు, పి ఈ టి కరీముద్దీన్, కళ్యాణి, జగ్గంపేట గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జీవి లలిత కుమారి ఆధ్వర్యంలో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కల్పించారు.

సర్వ శిక్ష అభియాన్ ద్వారా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆడపిల్లలపై ఇప్పుడు జరుగుతున్న వివిధ రకాలైన లైంగిక దాడులు, భౌతిక దాడులు తగ్గించడం కోసం ఆడపిల్లలు ఆత్మ రక్షణ విద్యా బోధన నేర్చుకొని ఆపద సమయంలో ఉపయోగించి తప్పించుకోవచ్చున్నారు. ప్రభుత్వం రాష్ట్రమంతా ఆత్మరక్షణ శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని కోచ్ టీవీవి రమణ తెలియజేశారు.

## 82 సంవత్సరాల వృద్ధుడికి ఇంటికి వెళ్లి పెన్షన్...




**జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి..**




**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 1:**బూరుగుపూడి గ్రామంలో శనివారం ఉదయం యానాబై రెండు సంవత్సరాల రేలంగి తాతారావు ఇంటికి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి నాలుగు వేల రూపాయలు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నవ్వుతూ మాట్లాడుతూ అవ్వ తాతను పరామర్శించారు. వారి యొక్క క్షేమాలు అడిగి తెలుసుకున్నారు ప్రతినెల ఒకటో తారీకు పెన్షన్ వస్తుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పీడీ, డి ఆర్ డి ఏ మూర్తి, ఎంపీడీఓ అశోక్ కుమార్,సత్య బిందు మండల ఏపీఎం సూరమ్మ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ సచివాలయం సిబ్బంది మరియు అడపా శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది..

## పెన్షన్,దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్,లుపంపిణీ

-యూనిట్ ఇంచార్జ్ బీరకసూర్యప్రకాశరావు



**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.1:**ఎన్.డి.ఏ.కూటమి ప్రభుత్వం రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,ఆదేశాల మేరకురంపచోడవరం నియోజక వర్గ శాసన సభ సభ్యురాలు మిరియాల శిరీషదేవి చూచనలు మేరకు మండలంలోని రేఖపల్లి,రామవరం,తదితర పం చాయితీ గ్రామాల్లోశనివారం యూనిట్ ఇంచార్జ్ బీరక సూర్య ప్రకాశరావు,రామవరం వైస్ సర్పంచ్ అకోజు భాగ్యలక్ష్మి,ద్వారా ఎన్టీఆర్ భరోసా పెన్షన్,లు పెన్షన్, దారులకు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలోయూనిట్ ఇంచార్జ్ బీరక సూర్య ప్రకాశరావు,రామవరం వైస్ సర్పంచ్ అకోజు భాగ్యలక్ష్మి,టిడిపి సీనియర్ నాయకులు గొర్రె వెంకటేష్,సవలం రాజేంద్రప్రసాద్,పాయంరామారావు,వైస్ సర్పంచ్ పాయం లక్ష్మణరావు,పాయం భాస్కర్,రావు, చిక్కాల మురళి,సోడి మూర్తి,పాయంతమ్మయ్య,తదిత రులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్ట పరిహారం అందిస్తాం. ఎమ్మెల్యే వేగుళ్ళ



**కపిలేశ్వరపురం పెన్ పవర్ నవంబర్ 1:**తుపాను బాధిత రైతాంగానికి ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో తుపాన్ బాధితుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాలు లో ఆ రాత్రి తలదాచుకున్న కుటుంబీకులకు ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ జోగేశ్వర రావు చేతులు మీదుగా శనివారం నగదు, బియ్యం,పప్పులు, పంచదార, నూనె, కూరగాయలు వంటి నిత్యావసర సరుకులు అందచేశారు. అలాగే మత్స్యకారుల కుటుంబీకులకు నిత్యావసర సరుకులు తోపాటు 50 కేజీలు బియ్యం అదనంగా పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు తుఫాన్ ప్రభావం తగ్గిన వెంటనే అధికారుల ద్వారా బాధితులను గుర్తించి వెంటనే నిత్యావసర సరుకులు, నగదు పంపిణీకి చర్యలు చేపట్టారని ఈ సందర్భంగా ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ ప్రశంసించారు. తుఫాన్ లు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ముందుగా నష్ట పోయేది రైతాంగం అని వేగుళ్ళ ఆవేదన చెందారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో వ్యవసాయానికి జరిగిన నష్టాన్ని రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ గణన ప్రక్రియ చేపట్టారని ,నివేదికలు అందిన వెంటనే తగిన పరిహారం అందచేస్తారని వేగుళ్ళ బరోసా ఇచ్చారు. .సీఎం చంద్రబాబు నిరంతరం పర్యవేక్షిస్తూ తీసుకున్న తుపాను నష్ట నివారణ చర్యలు వలనే ప్రాణ నష్టం జరగకుండా తుఫాన్ నుండి బయట పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాకా శ్రీనివాస్, మండల టీడీపీ అధ్యక్షుడు బి.సత్తిబాబు, ఏ ఎం. సి పువ్వుల చిట్టిబాబు, పి మురళి కృష్ణ,తహసీల్దార్ శ్రీనివాస్, ఈ ఓ పి ఆర్ డి.బి.వర ప్రసాద్, మండల పరిషత్ పరిపాలనాధికారి రాజేంద్ర ప్రసాద్, ఎమ్ ఎస్ ఓ పద్మ, కార్యదర్శి శివ చక్రవర్తి,వి ఆర్ ఓ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల్లో అవినీతి నిర్మూలనకు ఉద్యోగులు కృషి చేయాలి

- సి సి.ఏ. నిబంధనల ప్రకారం నడుచుకోవాలి
- ఏసీబీ డీఎస్పీ ఎం.కిషోర్ కుమార్






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్1:**ప్రభుత్వ శాఖల్లో అవినీతి కారణంగా ప్రజలు అనవసర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛత, నిబద్ధత, పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని
ఏసీబీ డీఎస్పీ ఎం.కిషోర్ కుమార్
విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో అవినీతి నిరోధక చట్టాలు, ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతలపై కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీబీ డీఎస్పీ ఎం. కిషోర్ కుమార్ మాట్లాడుతూ , రెవెన్యూ, ట్రెజరీ, పోలీసు, పౌర సరఫరాలు, ట్రాన్స్‌పోర్ట్ తదితర శాఖల్లో ప్రజా సేవలు అందుబాటులోకి రావాలంటే అవినీతి లేని పరిపాలన అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం, ఇంక్రిమెంట్లు లేదా పదోన్నతులు మంజూరు చేసే సమయంలో లంచాలు స్వీకరణ వంటి చర్యలు తీవ్రంగా పరిగణనలోకి వస్తాయని హెచ్చరించారు. సి.సి.ఏ. నిబంధనలను ప్రతి ఉద్యోగి ఖచ్చితంగా పాటించాలనీ, తమ విభాగాల్లో జరుగుతున్న అవినీతి చర్యలపై ఉద్యోగులు ధైర్యంగా ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల్లో అవగాహన, బాధ్యతాభావం పెంపొందించడమే ఈ కార్యశాల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి ఎం. సుజాత, ఏసీబీ ఇన్స్పెక్టర్లు ఎన్.వి. భాస్కరరావు, డి. వాసు కృష్ణ, వై. సతీష్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక గిరిజన జిల్లా ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్




**చింతూరు, పెన్ పవర్ నవంబర్ 1 :**రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక గిరిజన జిల్లాను ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం చింతూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులు, గిరిజనప్రాంత ప్రజల ప్రయోజనార్థం గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రంపచోడవరం, చింతూరు, పోలవరం డివిజన్లను కలుపుకొని ప్రత్యేక గిరిజన జిల్లాను ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల్లో ఈ వాగ్దానం చేసినప్పటికీ, గెలిచిన తర్వాత ఈ ప్రాంతాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలనే ఆలోచన దుర్మార్గమని ఆయన విమర్శించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల హక్కులు ఇప్పటికే హరించబడుతున్న నేపథ్యంలో, ఈ నిర్ణయం గిరిజనుల హక్కులకు మరింత అన్యాయం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేక జిల్లా ఏర్పాటుతోనే పోలవరం నిర్వాసితుల సమస్యలు, గిరిజన ప్రాంత ప్రజల అభివృద్ధి సమస్యలు పరిష్కారం అవుతాయని కిరణ్ పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణం ఆలోచన మార్చి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక గిరిజన జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, పల్లపు వెంకట్, మేకల నాగేశ్వరరావు, సీసం సురేష్, పులి సంతోష్, పాయం సీతారామయ్య, మడకం నాగమణి, యర్రంశెట్టి శ్రీనివాస్, మడకం చిన్నయ్య, పొడియం లక్ష్మన్, మల్లం సుబ్బమ్మ, చింతా రాంబాబు, సవలం కన్నయ్య, పట్రా రమేష్, కారం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శివ సాయి కూచిపూడి కళాక్షేత్రం తృతీయ వార్షికోత్సవం





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 1 :** నాట్యం మోక్ష సాధనం అనే సంకల్పంతో శ్రీ శివ సాయి కూచిపూడి కళాక్షేత్రం నిర్వహికురాలు కళా తపశ్వి శ్రీమతి తఙుకు సాయి మాధవి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రం లో చిన్నారులు, విద్యార్థినీలతో ఘనంగా కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. కళాక్షేత్రం తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీమతి సాయి మాధవి విద్యార్థినీ లో కూచిపూడి నాట్య ప్రదర్శనలు చేస్తు వారి వారి ప్రతిభలను చాటుకున్నారు. విద్యార్థినీల నాట్య ప్రదర్శనలు తిలకించిన గురువులు ఎంతో అబ్బుర పడి సాయి మాధవిని ప్రశంసలతో ముంచెత్తారు . కళలకు ఎంతో ప్రసిద్ధి గాంచిన సాహితీ నగరంలో గొప్ప కళాక్షేత్రం నిర్వహిస్తు కూచిపూడి కళకు జీవం పోస్తున్న శ్రీమతి సాయి మాదవి సేవలను పలువురు కొనియాడారు. ఎంతో మంది చిన్నారులకు కూచిపూడి నాట్యంలో శిక్షణ ఇస్తు ఈ కళ సాంప్రదాయాలను , ప్రత్యేకతను , హిందూ ధర్మ గొప్ప తనాన్ని జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుతున్న ఈ కళాక్షేత్రం భవిష్యత్ లో రాష్టపతి అవార్డును పొందటం ఖాయమని పలువురు వక్తలు ఆశాబావం వ్యక్త పరిచారు . ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ఈ కళాక్షేత్రం నుండి మంచి అవార్డులు, మెమోంటోలు దక్కించు కున్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో పెద్దలు , గురువులు , విద్యార్థినీల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం



**రాజమహేంద్రవరం పెన్ పవర్, నవంబర్ 1 :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సిలర్ (ఐ/సి) ఆచార్య డి. మునిరత్నం నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డి మునిరత్నం నాయుడు మాట్లాడుతూ, ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకై పొట్టి శ్రీరాములు 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించా రన్నారు. ఆయన త్యాగ ఫలితంగానే నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నాడు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటును ప్రకటించారని అన్నారు. మహనీయుని అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1996 అక్టోబర్ 17న తెలుగు విశ్వ విద్యాలయానికి “పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం” అనే పేరును అధికారికంగా గెజిట్ లో ప్రకటించిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొట్టి శ్రీరాములు స్మారకార్థం ఒక స్మృతివనం ఏర్పాటు చేసినట్లు గుర్తుచేసారు. రాబోయే రోజుల్లో శ్రీరాములు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను విశ్వవిద్యాలయం తరపున ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

విశ్రాంతి ఉద్యోగి పి. పార్ధసారధి మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు చివరి వరకూ దీక్ష కొనసాగించి ప్రాణత్యాగం చేసిన త్యాగ వీరుడన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్రేయపురం మండల డిప్యూటీ ఎం.పి.డి.ఓగా పి.వి.ఆర్.కె. రాజు బాధ్యతలు




**ఆత్రేయపురం,పెన్ పవర్ నవంబర్ 1 :**ఆత్రేయపురం మండల డిప్యూటీ ఎం.పి.డి.ఓగా పి.వి.ఆర్.కె. రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. మామిడికుదురు మండలం ఈదరాడ గ్రామ పంచాయతీ గ్రేడ్%-%1 కార్యదర్శిగా పనిచేసిన ఆయన పదోన్నతి పై ఆత్రేయపురం మండలానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్. వెంకటరామన్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరూ కొత్తగా నియమితులైన డిప్యూటీ ఎం.పి.డి.ఓ పి.వి.ఆర్.కె. రాజును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## తుఫాన్ బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ



**ఆత్రేయపురం,పెన్ పవర్ నవంబర్ 1**

మొందా తుఫాన్ ప్రభావంతో పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధిత కుటుంబాలకు సహాయక చర్యగా 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మెర్లపాలెం గ్రామ సర్పంచ్ మెర్ల రామచంద్రమూర్తి, టిడిపి నాయకులు లక్ష్మీపతి, కొమ్మర రాఘవరావు తదితరులు పాల్గొని బాధితులకు సరుకులు, నగదు సహాయం అందజేశారు. తుఫాన్ కారణంగా ఇళ్లను కోల్పోయిన బాధితులకు ప్రభుత్వంతో పాటు స్థానిక నాయకులు సహకరించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.

## తుఫాన్ బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 1.** తుఫాన్ వరద సహాయక చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిత్యవసర వస్తువులను శనివారం అందజేశారు. వర్షం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొని పలు కుటుంబాలకు చెందిన గోపాలపురం వాస్తవ్యులు పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్నారు. అటువంటి వారికి మొత్తం ఏర్పాటు చేసిన 25 కేజీల బియ్యం, లీటర్ నూనె, కందిపప్పు, పంచదార, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు వంటి నిత్యవసర వస్తువులను నాయకులు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తుఫాన్ కు సంబంధించి ప్రభుత్వం ముందుగానే స్పందించి తగు జాగ్రత్తలు తీసుకుందన్నారు. ఆ కారణంగానే ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గోపాలపురం గ్రామ మాజీ అధ్యక్షులు జ్యేష్ట శ్రీధర్, మద్దిపాటి రమేష్, పట్టణ అధ్యక్షులు బూరెలు వాసు, ఏం సి డైరెక్టర్ కూనపాం ప్రసాద్ బాబు, కొడవటి చిన్న వెంకటేశ్వరరావు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు రాపాక ఫణి కిషోర్, నీటి సంఘం అధ్యక్షులు కుందుల నారాయణరావు, మల్లిపూడి సుబ్బారావు, కాళ్లపు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## బాలోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి - ఎమ్మెల్యే మద్దిపాటి



**పెన్ పవర్, నవంబరు1:**నియోజకవర్గంలోని దేవరపల్లి మండలంలో ఈ నెల 28వ తేదీన జరగబోయే బాలయోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు కోరారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల విద్యాశాఖ అధికారులతో శనివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. నల్లజర్ల మండలం ప్రకాశరావు పాలెం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 28వ తేదీన జరగబోయే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆరవ తరగతి నుండి పది వరకు చదివే విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వప్రభుత్వేతర పాఠశాలలో చదివే విద్యార్థులు అందరూ పాల్గొన విధంగా చూడాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీస్తాయన్నారు. అంతేకాక వారు శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, ద్వారకాతిరుమల మండలానికి చెందిన మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు హెచ్ఎం పోసియ్య



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 1.** ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు తన ప్రాణాలను త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పెద్దాపురం ప్రధాన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకి పోసియ్య కొనియాడారు. నవంబర్ 1 ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరా ములు జయంతి వేడుకలను స్థానిక పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పోసియ్య మాట్లాడుతూ గతంలో ఆంధ్ర మద్రాస్ రాజధానిగా ఉమ్మడి రాష్ట్రంగా ఉండేది అన్నారు. తెలుగువారికి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని ఉద్దేశంతో పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తనువు చాలించారన్నారు. ఆయన దీక్ష ఫలితంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భాష ప్రయుక్త రాష్ట్రాల్లో ఆంధ్ర మొట్టమొదటదని దానికి ప్రధాన కారకుడు శ్రీరాములు అని కొనియాడారు. అటువంటి వ్యక్తిని విద్యార్థులతోపాటు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సనపల రాజశేఖర్, సిహెచ్ రత్నమని, సిహెచ్ రాజు, సీఆర్పీ కొయ్య నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - బ్రహ్మ రాజు



**గోపాలపురం, పెన్ పవర్, నవంబరు1.**రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు అన్నారు. మండలంలోని చిట్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ సరోజిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో బ్రహ్మరాజు మాట్లాడారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని తప్పనిసరిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని హితవుపలికారు. చెరుకుమిల్లి సొసైటీ అధ్యక్షులు గద్దె హరిబాబు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు. దళారుల మోసపూరిత మాటలను నమ్మి నష్టాలను, కష్టాలను కొనితెచ్చుకోవద్దన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించి గిట్టుబాటు ధర పొందాలన్నారు. టీడీపీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు నూతంగి దొరబాబు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నష్టపరిహారానికి సంబంధించి పంటల వివరాలు సేకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ ప్రాంతంలో పంటల నష్టాన్ని స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు స్వయంగా పరిశీలించారని రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు కే శ్రీనివాసరావు, కే ఏసుబాబు, రైతులు నందిన సుబ్రహ్మణ్యం, కొండేపాటి రత్నాజీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యానికిఅధిక ప్రాధాన్యత - అన్నవరం

**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 1.** కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు కొర్లపాటి అన్నవరం అన్నారు. గ్రామానికి చెందిన పిల్లి వెంకటలక్ష్మి, వరిగేటి రాజు లు అనారోగ్యం బారిన పడ్డారు. వారిని ఆసుపత్రి లో వైద్య్య నిమిత్తం చేర్పించారు. ఆసుపత్రి ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కులను అన్నవరం చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఈ చెక్కులు రావడానికి కారకులైన స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కరకపాడు గ్రామానికి చెందిన ఆకుల కొండలరావు, వాసు బోయిన నరసింహమూర్తి లకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన లక్ష 42 వేల 286 రూపాయల చెక్కు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అందించినట్లు గ్రామ టిడిపి అధ్యక్షులు కుచ్చు వెంకటేశ్వరరావు తెలిపారు.

# ఏడువారాల వెంకటేశ్వర స్వామివారిని ప్రముఖుల దర్శనం





**కార్తీక మాస ఏకాదశి సందర్భంగా వాడపల్లి కోనసీమ తిరుమలలో భక్తుల రద్దీ**

**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 1:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి కోనసీమ తిరుమలలోని ఏడువారాల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో శనివారం భక్తి కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. వేకువ జాము నుండి భక్తులు భారీగా తరలి వచ్చారు.
వేకువజామున మేలుకొలుపు సేవ, సుప్రభాత సేవ, అలంకరణోత్సవం అనంతరం భక్తులకు మొదటి హారతి దర్శన భాగ్యం కల్పించారు. సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు ఆలయ వాడ వీధుల్లో ఏడు ప్రదక్షిణాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.కార్తీక మాస ఏకాదశి సందర్భంగా పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్, రాజోలు ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, మండపేట జనసేన ఇన్‌ఛార్జి మరియు రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుల లీలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనిత కుమారి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వచనం పొందారు.వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు స్వామివారి చిత్రపటం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ అధికారి శ్రీనివాస్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.





# సైక్లోన్ మొంథా ఫైటర్స్ అవార్డు అందుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి




**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 1.** తుఫాన్ సమయంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు సైక్లోన్ మొంథా ఫైటర్స్ అవార్డు అందుకొన్నారు. అమరావతిలో జరిగిన అభినందన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఎమ్మెల్యే మద్దిపాటి జ్ఞాపిక, ప్రశంసా పత్రం, అందుకున్నారు. తుఫాన్ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా నాయకులుచేసిన సేవలను గుర్తించి ఈ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం ఆనందదాయకం అన్నారు. తుఫాను సమయంలో రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవలు అందించిన ప్రజాప్రతినిధులు, అధికారు లు, సిబ్బంది, కరపత్ర సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధి అందరకు ఈ గౌరవం దక్కుతుందన్నారు. సమిష్టి కృషి వలన మాత్రమేఈ నుండి విపత్తు నుండి బయటపడ్డామన్నారు. భయంకరమైన గాలులు, వర్షం వచ్చినప్పటికీ ఏ రకమైన ప్రమాదం జరగకుండా ప్రజలను కాపాడడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా సేవలందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఔట్ సోర్సింగ్,(కాంట్రాక్టు) ఉద్యోగస్తులను పర్మినెంట్, చేయాలి.

**-మండలాల ఔట్ సోర్సింగ్,(కాంట్రాక్టు)ఉద్యోగస్తులు**



**వి.ఆర్.పురంపెన్.పవర్.నవంబర్.1** ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్,అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు సున్నం శ్రీరాములు దొర అధ్యర్యంలోశని వారం జలవనరులమంత్రికు ఔట్ సోర్సింగ్,ఉద్యోగస్తులు వివిధసమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూఈ ఔట్ సోర్సింగ్,(కాంట్రాక్టు)ఉద్యోగస్తుల సమ స్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు,తోమాట్లా డతానని,హామీఇచ్చారు.వినతిపత్రంలోని సమస్యలు ఏజె న్సీ ప్రాంతా లలోఉన్న ఐటిడిఏ,లు పరిధిలో సుమారు వెయ్యిమంది కాంట్రాక్టుఅండ్ ఔట్ సోర్సింగ్, ఉద్యోగస్తులు ఉన్నారని,ఔట్,సోర్సింగ్,ఉద్యోగస్తులు10 సంవత్సరాలుగా పనిచే స్తూఅరకొరక(చాలిచాలని) జీతంతో నానా బాధలు
పడుతున్నారని,ఔట్,సోర్సింగ్,ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని,లేని పక్షంలోరెగ్యులర్ అయ్యేంతవరకు వంద శాతం గ్రాస్ శాలరీ ఆమలు చేయాలని,మంత్రినుకోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు కె. అనూష,పార్మసిస్ట్,జ్యోతి,స్టాఫ్ నర్స్,ఎస్.బుచ్చయ్య హెచ్.ఏ.ఎం.శివ పార్వతి,ఎన్.శివకుమారి,ఎస్.వెంకటే శ్వర్లు,ఎస్.సాగర్,ఎస్.వాసు,పి.నరేష్,తదితరుల ు పాల్గొ న్నారు.

# తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి

**నిత్యావసరాలు అందజేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ**



**తణుకు పెన్ పవర్ :**ఇటీవల మొంథా తుపాను కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా అధికారులు, కూటమి నాయకులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తుపాను ప్రభావంతో ఇబ్బందులు పడిన బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఇరగవరం మండలంలోని 250 కుటుంబాలకు పది కిలోల బియ్యంతోపాటు నిత్యావసరాలను శనివారం ఎమ్మెల్యే రాధాకృష్ణ పంపిణీ చేసి మాట్లాడారు. మొంథా తుపాను ప్రభావం ఉంటుందుని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేసిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు ప్రజలతోపాటు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. తుపాను కారణంగా తణుకు నియోజకవర్గంలో కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలను విద్యుత్, ఫైర్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించారని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు, కూటమి శ్రేణులను ఎమ్మెల్యే రాధాకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు

**మాజీ మంత్రి వనిత**



**గోపాల పురం, పెన్ పవర్, నవంబర్ 1.** అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ తానేటి వనిత కొనియాడారు. శ్రీరాములు జయంతి వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వెలగా శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వారందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలనే సదుద్దేశంతో ఆయన 58 రోజులు తన ఇంటి వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారన్నారు. ప్రాణత్యాగం తో ఆంధ్రులకు ముక్తి లభించి ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగిందన్నారు. అటువంటి వ్యక్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పొట్టి శ్రీరాములు లాంటి మహోన్నత వ్యక్తుల జీవిత చరిత్రలను తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూసం మోహన్ రెడ్డి, సాలి వేణు, పోతుల అప్పిరెడ్డి, సలీం తదితరులు పాల్గొన్నారు.

# తామరాడ సర్పంచ్ తోట అయ్యనకు ఘనంగా సన్మానం.



**కిర్లంపూడి, పెన్ పవర్,నవంబర్ 1:** కిర్లంపూడి మండలం తామరాడ గ్రామ సర్పంచ్ తోట అయ్యన్నను
తామరాడ బిందు ఆశ్రమం భవానీ శంకర్ స్వామి ఆలయంలో శనివారం గ్రామ పెద్దలు ప్రజలు అందరూ కలిసి తామరాడ గ్రామ సర్పంచ్ తోట అయ్యనను ఎంతో ఘనంగా సన్మానించారు . ముందుగా ఆశ్రమ పీఠాధిపతులు తాతాచార్యులు పద్మనాభుని సత్యనారాయణ ఆచార్య లు శిష్యులు, రాంబాబు, కృష్ణ, పెద్దిరెడ్డి లక్ష్మణ్,ఆకుల శ్రీను ముందు పూర్ణ కుంభంతో ఆయన స్వాగతం పలికారు . అనంతరం ఆశ్రమం లో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ టిడిపి నాయకులు గోకేడ రాంబాబు మాట్లాడుతూ ఆలయాలకు గ్రామాల్లో రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇచ్చి గ్రామస్తుల మనస్సుల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. ఆశ్రమం కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ అనుకుల శ్రీకాంత్, గోకేడ సత్యనారాయణ, అడబాల సుబ్బారాయుడు ఎంపీటీసీలు అల్లు శివరామకృష్ణ గోకేడ రాజా, బండారు ప్రసాద్, మాజీ ఎంపిటిసి పంచాది నానాజీ, ఆరిశ సత్యనారాయణ, పెద్దిరెడ్డి రాము, గోకేడ ప్రసాదు, గంధం బాబీలు పలువురు పూలమాలతో శాలువా కప్పి మెమొంటోఇచ్చి తోట అయ్యన్నను ఎంతో ఘనంగా సత్కరించారు, ప్రతి గ్రామపంచాయతీ సర్పంచ్ గ్రామాల అభివృద్ధి లో ముందు ఉండాలని పలు వురు ఆకాంక్షించారు.

# మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 1:** మండల పరిధిలోని గొల్లపాలెం, మంజేరు ,శీల,ఆర్యవటం, చేదువాడ, కాజులూరు, తిప్పరాజుపాలెం, శలపాక తదితర గ్రామాల్లో కూటమి నేతలు, సచివాలయ అధికారులు పెన్షన్ దారులకు పింఛన్లు పంపిణీ చేశారు.గొల్లపాలెంలో పించన్లు పంపిణీ కార్యక్రమంలో తాడి మాచారెడ్డి (టిఎంఆర్),అంగర కృష్ణ,నక్కా శ్రీను, అత్తిలి వెంకటరమణ, శ్రీరామమూర్తి, నాగేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శులు సిహెచ్ సూర్య ప్రకాష్,భాగ్య, వీఆర్వో శ్రావణి,అలాగే మంజేరు గ్రామంలో కూటమి నాయకులు దడాల నాగార్జున, పుణ్య మంతుల రామకృష్ణ, కార్యదర్శి ఎం.ఎస్.ఎస్.ఎస్ రావు,శలపాక గ్రామంలో గ్రామ సర్పంచ్ పోతుల గనిరాజు, కూటమి నాయకులు, కార్యదర్శి ఎస్.శివకుమార్,సచివాలయం సిబ్బంది సుధాకర్, భాస్కర్, కిషోర్, తదితరులు పంపిణీ చేశారు.చేదువాడ గ్రామంలో కూటమి నాయకులు రెడ్డి శేషారావు,వీఆర్వో వరలక్ష్మి, కార్యదర్శి డి.అపర్ణ సచివాలయం సిబ్బంది, అలాగే తిప్పరాజు పాలెం గ్రామం లో కూటమి నాయకులు యాళ్ళ ఆంజనేయ వరప్రసాద్,అపర్ణ, సచివాలయం సిబ్బంది పింఛన్లు పంపిణీ చేశారు.ఆర్యవటం గ్రామంలో కూటమి నాయకులు,కార్యదర్శి కె.సూరిబాబు, వీఆర్వో రాయుడు, సచివాలయం సిబ్బంది తదితరులు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఉడతా అప్పారావుకు ముద్రగడ గిరిబాబు పరామర్శ



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 1:**సీనియర్ జర్నలిస్ట్, ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉడతా అప్పారావును శనివారం ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ముద్రగడ గిరిబాబు పరామర్శించారు. అప్పారావు మాతృమూర్తి ఉడతా నూకలమ్మ ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు శనివారం అప్పారావు స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తమ తీవ్ర ప్రగాఢ సంతాపన్ని తెలియజేసారు.అయన వెంట కట్టు సూరిబాబు, మద్రా చిట్టిబాబు,కట్టు నాని,బులిపే గోపి,బత్తిన సత్యన్నారాయణ,నేతల నాగేశ్వరావు, మురా నాగేశ్వరావు,సాదే డేవిడ్ రాజు, సలాది నేరయ్య,సాదే సూరిబాబు,గుద్దాటి రాజు,తదితరులు ఉన్నారు.

# నేడు కోరుకొండ శ్రీరంగపట్నం కు భారీ వాహనాలకు అనుమతి లేదు..

- శ్రీ లక్ష్మీనరసింహస్వామి తెప్పోత్సవము, కళ్యాణం ఏర్పాట్లు పరివేక్షణ...
- సిఐ సత్య కిషోర్



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 1:**
రాకపోకలు బంద్.. కోరుకొండ సిఐ సత్య కిషోర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి తెప్పోత్సవం మరియు కళ్యాణం నేపథ్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా టెంపుల్ వారి ఇచ్చిన ప్రోటోకాల్ వ్యక్తులు మాత్రమే తెప్పోత్సవం వాహనంపైకి అనుమతించడం జరుగుతుంది. సాయంత్రం నాలుగు గంటల నుండి కోరుకొండ శ్రీరంగపట్నం వైపు వెళ్ళు భారీ వాహనాలకు అనుమతి లేదు ఈ నిబంధనలు సాయంత్రం నాలుగు గంటల నుంచి అమలులో ఉంటుందని అదే విధంగా వాహనదారులకు కార్లు, బైకు,ఆటో ప్యాసింజర్లకు అందరికి కూడా పార్కింగ్ స్థలాన్ని రాజబాబు కాలేజీలో ఇవ్వడం జరిగింది సి ఐ సత్య కిషోర్ తెలియజేశారు.

# చింతలూరులో వైభవంగా కార్తీక దీపారాధన.

- ఆధ్యాత్మిక వెలుగులతో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం





**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 01:**మండలంలోని చింతలూరులో శనివారం రాత్రి కార్తీక దీపారాధన మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉత్తర ముఖ ద్వార ఆలయంగా ప్రఖ్యాతి గాంచిన స్థానిక శ్రీశ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో హరే శ్రీనివాస భక్త భజన బృందం ఆధ్వర్యంలో పరిసర గ్రామాలకు చెందిన మహిళ భక్తులు భారీగా చేరుకుని ఆధ్యాత్మిక చింతనతో కార్తీక దీపారాధన చేశారు. దేవతామూర్తుల ఆకారంలో రూపొందించిన రంగవల్లుల చుట్టూ ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన కార్తీక దీపాలను వెలగించారు. దీంతో ఆప్రాంతమంతా దైదీప్యమానంగా వెలిగిపోయింది. విద్యుతీలంకరణతో ఆలయం భక్తులను అలరించింది. వేంకటేశ్వర నామఃస్మరణతో ప్రాంతమంతా మార్మోగిపోయింది. ఈసందర్భంగా భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామిని, గోశాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అల్లంరాజు రామకృష్ణమూర్తి, ద్విభాష్యం కాశీ విశ్వనాథం, అల్లంరాజు భరణి, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం-కూచిపూడి గణపతి



**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 1:**అన్నదేవరపేట వయా వెంకటాయపాలెం, అన్నదేవరపేట వయా వేగేశ్వరపురం వంతెనలు శిథిలావస్థకు చేరాయి. ఈ రెండు వంతెనలు నిర్మాణం జరగాలని అన్నదేవరపేట గ్రామ ప్రజలు కోరుతున్నారు. రోజు వందలాది మంది రైతులు, సామాన్య ప్రజానీకం ఈ మార్గం వెంట ప్రయాణం చెయ్యటం జరుగుతుంది. వరదలు వచ్చినప్పుడు నీరు చేరి రైతులు గాని, సామాన్య ప్రజలు గాని అటు నుండి ఇటు, ఇటు నుండి అటు వెళ్లే పరిస్థితి లేదని గ్రామస్థులు కోరారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని ఈ రెండు వంతెనలా నిర్మాణం జరగాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగిందని తెలియజేశారు. త్వరలోనే గ్రామానికి శుభవార్త వస్తుందని, రైతులకు, ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, టీడీపీ యువ నాయకులు కూచిపూడి గణపతి, కూచిపూడి నరేంద్ర, పల్లె ప్రకాష్ తదితరులు తెలిపారు.

# దీపోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులు..





అన్న సమారాధనకు లక్ష రూపాయలు విరాళం..

**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 1:** కోరిన కోరికలు తీర్చే శ్రీ కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి దీపోత్సవ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్న సమారాధన కమిటీ సభ్యులకు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి దొర, కర్రీ లక్ష్మీ సరోజ గణేష్, అడ్డాల శ్రీను, జాజుల గణేష్, తెలగంశెట్టి శ్రీను, కామిశెట్టి దొరబాబు, బడగలపాటి శ్రీను, సుంకర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జనార్ధన స్వామిని దర్శించుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త వైట్ల కనకదుర్గారావు




**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 01:**నవ జనార్ధన ఆలయాల్లో అత్యంత ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారిని శనివారం ప్రముఖ పారిశ్రామికవేత్త వైట్ల కనకదుర్గారావు దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు సాదర స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం వైట్ల కనకదుర్గారావు దంపతులకు అర్చకులు ఖండవిల్లి వెంకట సత్య ప్రభాకర్ ఆచార్యులు, అంగర సాయిభగవానాచార్యులు ఆశీర్వచనం అందజేశారు. ప్రతి శనివారం స్వామివారి అలంకరణ అద్భుతంగా ఉంటుందని, ఆలయం నిత్య నూతనంగా వెలుగొందుతూ అశేష సంఖ్యలో భక్తజనం తరలిరావడం ఆనందంగా ఉందని, స్వామివారి కృప అందరిపై ఉండాలని ఈ సందర్భంగా కనకదుర్గారావు అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బా రాంబాబు, చిన్నం సుబ్బలక్ష్మి,అయినవిల్లి వీర వెంకట సత్యనారాయణమూర్తి, ధారా దుర్గాభవాని తదితరి సభ్యులు, భక్త బృందం పాల్గొన్నారు

# అవ్వ తాతలకు పెన్షన్ పంపిణీ...

తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 1:**రాజానగరం నియోజకవర్గంలోని కోరుకొండ మండలం గాడాల గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం రుడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి సచివాలయం సిబ్బంది కలిసి అవ్వ తాతలు ఇంటికి వెళ్లి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని వారికి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ ప్రజల సేవే మా పార్టీ ధ్యేయం. ప్రతి అర్హుడికి సమయానికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నాం. పేదల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,సచివాలయ సిబ్బంది,పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు పారిశ్రామిక అవగాహన సదస్సు.

ఈనెల 3న చెముడులంకలో ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 01:** యువతీ యువకులకు పారిశ్రామిక అవగాహన కల్పించి పరిశ్రమల ఏర్పాటు పై ఆసక్తి పెంపొందించే విధంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఈనెల 3న ఆలమూరు మండలం చెముడు లంకలో పారిశ్రామిక అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు తెలిపారు. ప్రతి ఇంటికి ఒక పరిశ్రమ తయారు చేయాలని లక్ష్యంతో పరిశ్రమల స్థాపన పై అవగాహన మరియు పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు రుణ సదుపాయాలు తదితర అంశాలపై అధికారుల సమక్షంలో ఈ అవగాహన సదస్సు జరుగుతుందని ఈ సదస్సుకు ఆలమూరు మండలంలోని యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు. చెముడు లంక శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు ప్రారంభమవుతుంది. అని ఆయన వివరించారు. ఈ సదస్సుకు యువతీ యువకులను అధిక సంఖ్యలో తరలించే బాధ్యత కూటమి నాయకులు తీసుకోవాలని ఈదల సత్తిబాబు కోరారు.

# నేడు నర్సిపూడిలో కోటి దీపోత్సం






**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 01:**మండలంలోని నర్సిపూడి గ్రామంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా ప్రతీ ఏటా కోటి దీపోత్సవాన్ని అశేష భక్తవాహిణి మధ్య కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. లక్ష దీపోత్సవంతో ప్రారంభమై 35వ క్షీరాబ్ది ద్వాదశి కోటి దీపోత్సవంగా మారిన ఈ దీపాల పండగను ఈనెల రెండవ తేదీన అనగా నేడు ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి ఆలయం ప్రాంగణం వద్ద నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేసారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలియజేశారు. ప్రతీ ఏడాది కోటి దీపాల పండుగ నిర్వహిస్తోన్న విషయం భక్తలకు విదితమే కార్తీక మాసంలో కోటి దివ్వెల పండుగ నేటి తరానికి సనాతన సంస్కృతి పరిచయం చేస్తోంది. కావున భక్తులందరూ విచ్చేసి ఆ స్వామివారి దివ్య ఆశీస్సులు పొందగలరని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు తెలియజేసి ఉన్నారు.

# తొమ్మిదవ తరగతి విద్యార్థి ప్రశాంత్ కు ప్రథమ బహుమతి..



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 1:**మండలంలో కేంద్రమైన వంగలపూడి గ్రామ పంచాయితీ పరిధిలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషా శైలజ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వీర జవాన్ ల పై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో బాగంగా విద్యార్థులకు రేఖా చిత్రం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి ప్రశాంత్ గీసిన రేఖా చిత్రం అయిన మంచు కొండలో విధులు నిర్వహిస్తున్న సైనికుడు చిత్రం ప్రథమ బహుమతి గా సాధించారు. ఈ సందర్భంగా ఉషా శైలజ మాట్లాడుతూ భారతదేశాని కాపాడడం కోసం కుటుంబాని విడిచి అనునిత్యం మంచు కొండలో ఎడారుల్లో నిలువు లోతు మురికి నీటిలో విధులు నిర్వహిస్తున్న వీర జవాన్ ల గురించి విద్యార్థులలో చైతన్యం తీసుకురావాలనే ముఖ్య ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం వీరగాధ 5.0 కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అన్నారు. విద్యార్థులకు జవాన్ల గురించి తెలిసేలా వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెదవేగి మండలంలో ముమ్మరంగా సూపర్ శానిటేషన్ కార్యక్రమాలు







**ఏలూరు నవంబర్ 1 పెన్ పవర్:** దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం లో మొంధా తుఫాను వల్ల మండలంలోని 30 గ్రామాల పరిధిలో జిల్లా కలెక్టర్, నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదేశాల మేరకు గ్రామాలలో పారిశుధ్యం క్షీణించకుండా ఎటువంటి వ్యాధులు ప్రబల కుండా స్వీయ పర్యవేక్షణలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు పెదవేగి ఎంపీడీవో కే రవికుమార్ తెలిపారు.

**పెద్దకడిమి గ్రామంలో :**
దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం పెద్దకడిమి గ్రామంలో గ్రామ సర్పంచ్ కొసరాజు బలరామకృష్ణ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులతో గ్రామంలోని అన్ని వార్డులలో చెత్తను తొలగించి, డ్రైన్ లలో కూడిక చేయించి, రోడ్లపై నిలిచిన వర్షపు నీరును, దోమలు వ్యాప్తి చెందకుండా రసాయనాలు వెదజలించినట్లు పంచాయతీ కార్యదర్శి సరస్వతి తెలిపారు. ఎంపీడీవో ఆదేశాల మేరకు ఎంపీడీవో స్వీయ పర్యవేక్షణలో గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు.

**పినకడిమి గ్రామంలో:**
పెదవేగి మండలం పినకడిమి గ్రామంలో ఎంపీడీవో కే రవి కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని జంగాల ఏరియా ప్రాంతంలోనూ, ఎస్సీ ఏరియా ప్రాంతంలోనూ, పారిశుద్ధ్య కార్మికులతో డ్రైన్లలో సిల్ట్ ను తొలగించి, రోడ్ల వెంబడి చెత్తాచెదారాలను తొలగించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి జితేంద్ర కుమార్ తెలిపారు. ఎంపీడీవో ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రధాన రహదారి లో పగిలిన పైప్ లైన్ కు మరమ్మతులు చేసి తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**బాపిరాజు గూడెం గ్రామంలో**
పెదవేగి మండలం బాపిరాజు గూడెం గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు బొప్పన సుధాకర్ నేతృత్వంలో గ్రామ సర్పంచ్ జోగి పెద్ద పెంటయ్య పర్యవేక్షణలో గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులతో అన్ని వార్డులను శుభ్రపరచి, డ్రైన్లలో తొలగించి, రోడ్లపై చెత్తాచెదారాలను తొలగించి, రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని డ్రైన్లలోకి మళ్లించి రసాయనాలు వెదజల్లి దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకున్నట్లు గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు బొప్పన మార్కండేయులు, నీటి సంఘం అధ్యక్షులు కూరపాటి రాజబాబు, యాదవ సంఘం అధ్యక్షులు టి .జములయ్య తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన కూటమి నాయకులు







**గాజువాక:పెన్ పవర్, నవంబర్ 01:**గంగవరం పల్లిపాలెంలో కూటమి ప్రభుత్వం పేదలకు రేషన్ పంపిణీ చేసింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, బాజపా రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు టిడిపి నాయకులు పెదగంట్యాడ తహసీల్దార్ ఆమని , ఏఎస్ఓ టి. కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంధా తుఫాను కారణంగా చేపల వేటకు వెల్లని మత్స్యకారులను గుర్తించి కూటమి ప్రభుత్వం తరపున టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు మరియు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు సూచనలు మేరకు ఒక్కో కుటుంబానికి యాభై కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, ఉల్లిపాయలు, పంచదార,నూనె,బంగాళదుంపలు వంటి నిత్యావసరాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పదమూడు వేల మందికి ఉచితంగా రేషన్ పంపిణీ చేసామని తెలిపారు. అనంతరం పలువురు వృద్ధులకు నాలుగు వేల రూపాయల చొప్పున ఫించన్ నగదు అందజేశారు. కార్యక్రమంలో మొల్లి పెంటి రాజు, పేర్ల అప్పారావు, గరికిన మాధవి,అమ్మోరు, ముసలయ్య , శంకరరావు, కోవిరి హరికృష్ణ, కోన చిన అప్పారావు, జ్యోతి రెడ్డి, కోవిరి పెంటయ్య, మాధవ్, పెదప్పయ్య,కదిరి పోలరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు టెట్ టెన్షన్



**కూనవరం,పెన్ పవర్,నవంబర్ 1.**మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో యుటిఎఫ్ కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం యుటిఎఫ్ అధ్యక్షులు ఎ నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యవర్గ సమావేశం లో మండల ప్రధాన కార్యదర్శి పి కన్నారావు మాట్లాడుతూ సీనియర్ టీచర్స్ కు టెట్ టెన్షన్ పట్టుకుందని అన్నారు. ఐదేళ్ల తర్వాత ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులందరూ సర్వీస్ లో కొనసాగాలంటే తప్పనిసరిగా రెండేళ్లలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగం నుండి రిటైర్ కావాలని,ఐదేళ్లు లోపు సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులు కూడా ప్రమోషన్ కావాలంటే టెట్ పాస్ కావాల్సిందే అంటూ సెప్టెంబర్ 1వ తేదీన సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిందని పేర్కొన్నారు.2010 ఆగష్టు 23 ముందు నియమకమైన ఉపాధ్యాయులల్లో దాదాపు 25 లక్షల మంది టీచర్ల ఉద్యోగాలకు ప్రమాదం పొంది ఉందని,సీనియర్ టీచర్లకు టెట్ టెన్షన్ నుండి భరోసా ఇవ్వాల్సిన భాద్యత ప్రభుత్వాలదే అని అన్నారు. ఈ సమావేశం లో కుమారి, ధనలక్ష్మి,యమాని,శాంతి, సత్యవతి,గీతా ప్రియాంక, లక్ష్మి,సుల్తాన,మహతి,గౌతమీ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అప్రమత్తతతో రింతాడ హస్టల్ బాలికలు సురక్షితం

పిర్యాదు అందిన కొద్ది గంటల్లోనే ముగ్గురు మైనర్ బాలికలను గుర్తించిన పోలీసులు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,నవంబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ జిటిడబ్ల్యూ బాలికల హాస్టల్ నుండి మిస్సైన ముగ్గురు మైనర్ బాలికలను పోలీసులు వేగవంతమైన చర్యలతో సురక్షితంగా గుర్తించారు. గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్ వివరాల ప్రకారం, అక్టోబర్ 31 వ తేదీ సాయంత్రం సుమారు 5:30 గంటల సమయంలో చింతపల్లి ఏఎస్పీకి రింతాడ జిటిడబ్ల్యూ బాలికల హాస్టల్ నుండి ముగ్గురు బాలికలు కనిపించడం లేదన్న సమాచారం అందింది. సమాచారం మేరకు జి.కె. వీధి ఎస్సై సురేష్ తన సిబ్బందితో కలిసి హొస్టల్కి చేరుకుని విచారణ ప్రారంభించారువిచారణలో, అక్టోబర్ 30న ఉదయం 6:30 నుంచి 7:00 గంటల మధ్య, 8వ తరగతిలో చదువుతున్న ముగ్గురు బాలికలు హస్టల్ ప్రాంగణం నుండి ప్రధాన గేటు ద్వారా బయటకు వెళ్లి, తమ ఆధార్ కార్డులను ఉపయోగించి ఆర్టీసీ బస్సులో ప్రయాణించినట్లు గుర్తించారు.తదుపరి, అక్టోబర్ 31న రాత్రి 9:00 గంటల సమయంలో ఆ బాలికల విశాఖపట్నం ఆర్టీసీ కంప్లెక్స్ వద్ద ఉన్నారన్న సమాచారం అందడంతో, ఎస్సై సురేష్ చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా కు తెలియజేసి, తన బృందంతో కలిసి విశాఖపట్నానికి చేరుకున్నారు.అక్కడ ముగ్గురు బాలికలను సురక్షితంగా గుర్తించి, రాత్రి 4:00 గంటలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి,హస్టల్ వార్డెన్కి అప్పగించారు.పిర్యాదు అందిన కొద్ది గంటల్లోనే మిస్సైన బాలికలను సురక్షితంగా గుర్తించి హస్టల్కి చేర్చడం ద్వారా పెద్ద ప్రమాదాన్ని నివారించామని ఎస్సై తెలిపారు.ఈ ఘటనపై ఉన్నతాధికారులు పోలీసు బృందం చురుకైన చర్యలను అభినందించారు.ఆదివాసి పిల్లలను సురక్షితంగా జిటిడబ్ల్యూ ఆశ్రమ పాఠశాలకు చేర్చిన జీకే వీధి ఎస్సై సురేష్ కు, ఏఎస్పీకి అధికారులకు పాఠశాల సిబ్బంది,విద్యార్థినుల తల్లిదండ్రులు,పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, ప్రజలు, ప్రశంసించారు.

# బిర్సా ముండా 150వ దినోత్సవ వేడుకలు.



- స్వాతంత్ర పోరాటంలో గిరిజనుల పాత్ర కీలకం
- బ్రిటిష్ పోరాటంలో గిరిజన బిర్సా ముండ త్యాగఫలమే ఈనాటి స్వతంత్రం,ఫలం.
- శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తోక జగదీశ్వరి.

**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 01 పెన్ పవర్.**స్వాతంత్ర పోరాటంలో గిరిజన నాయకుల,ప్రజలదే కీలక పాత్రని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి అన్నారు.నవంబర్ 1నుండి 15 వరకు జరిగే జన్ జాతీయ గౌరవ దినోత్సవం కార్యక్రమంలో స్వతంత్ర సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను శనివారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో గిరిమిత్ర భవనంలో శనివారం నాడు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాటాలు చేసిన వాళ్లలో మన గిరిజనులు ఉండటం మనకెంతో గర్వకారణమని గిరిజనులు స్వేచ్ఛగా,స్వతంత్రంగా ఉండడానికి గల ముఖ్య కారణం బిర్సా ముండా అని తెలిపారు.గిరిజనుల కోసం ఆయన చేసిన పోరాటమే ఈనాడు గిరిజన జాతి గుర్తింపు కలిగి జీవిస్తుందని పేర్కొన్నారు.ప్రతీ మండలంలోనూ బిర్సా ముండా జయంతి వేడుకలను నిర్వహించాల్సిన అవసరం ఉందని.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు.పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ మానవజాతి మనుగడలో మూలం ఆదివాసీలేనని.బ్రిటిష్ వారు భరతదేశాన్ని పాలించే రోజుల్లో గిరిజన ప్రజలను హీనంగా చూసేవారని,గిరిజనుల ఆస్తులను,మానప్రాణాలను హరించే బ్రిటిష్ వారి నుండి గిరిజనుల ఏకతాటిపై తీసుకువచ్చి వారి మానప్రాణాలను కాపాడిన గొప్ప నాయకుడు బిర్సా ముండా అని తెలిపారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,బిర్సా ముండా ఆత్మస్ఫూర్తి దిశగా గిరిజనుల ఆర్థిక,సామాజిక స్థితి మెరుగుపరచడానికి మరింత కృషి చేస్తామని శాసన సభ్యులు విజయ చంద్ర తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మరియు ఇంచార్జి గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,బిర్సా ముండా భారత స్వాతంత్ర్య పోరాటం చరిత్రలో ఒక స్ఫూర్తిదాయకమైన నాయకుడని కొనియాడారు.గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం,త్యాగం మనందరికీ ఆదర్శప్రాయమైందని,యువత ఆయన ఆత్మస్ఫూర్తిని అవలంబించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.బిర్సా ముండా త్యాగం,గిరిజన హక్కుల కోసం చేసిన పోరాటం యువతకు స్ఫూర్తి.ఆయన ఆదర్శాలను అనుసరించాలని సూచించారు.జిల్లాలో అనుకోని సంఘటన జరగడం బాధాకరమని, విద్యార్థుల తల్లిదండ్రులు సహకారం చాలా గొప్పదని అన్నారు. అనంతరం ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,శాసన సభ్యులు,జాయింట్ కలెక్టర్,గిరిజన సంఘ నేతలు బిర్సా ముండా చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు.ముందుగా బిర్సా ముండా జయంతి సందర్భంగా పార్వతీపురం ఆర్టిసి కాంప్లెక్స్ నుండి ఐటిడిఎ కార్యాలయం వరకూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధర్మ చంద్రా రెడ్డి,రాష్ట్ర గిరిజన సంక్షేమ సంస్థ సభ్యులు తేజోవాణి, కొప్పల వెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు,గిరిజన సంఘ నాయకులు,విద్యార్థులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గూడెం కొత్త వీధిలో ఎంపీటీసీ చేతుల మీదుగా పింఛన్ పంపిణీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 1:**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి ఎంపీటీసీ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు రిమెల రాజేశ్వరి ఆధ్వర్యంలో అర్హులైన వారికి పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ రాజేశ్వరి ఈ సందర్భంగా మాట్లాడుతూ, “ప్రతినెల మొదటి రోజునే మండలంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేయడం ఆనందదాయకం” అని పేర్కొన్నారు. ఇంకా, అర్హులై ఉండి పింఛన్ అందుకోని వారు తమ తమ సచివాలయాలను సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. పింఛన్ పంపిణీ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనప్పటికీ వెంటనే తమకు సమాచారం అందజేయాలని,ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పింఛన్ పొందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 87వ వార్డ్ లో అరుహ్యులందరకి పెన్షన్ పంపిణి కార్యక్రమం

ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం






**గాజువాక: పెన్ పవర్, నవంబర్ 01:**అర్హులైనటువంటి లబ్ధిదారులకు స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేయడం ఓ మంచి కార్యక్రమం అని పెన్షన్ పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒకటో తారీఖున అర్హులకు పెన్షన్ పంపిణీ చేయాలన్న మంచి ఆలోచనలో భాగంగా 87వ వార్డు పరిధిలో ఉదయం 06:00 గంటల నుండి సచివాలయం సిబ్బందితో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం వల్ల.ప్రజలు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లా రాము, బొడ్డేటి సత్తిబాబు, కడుపుట్ల శ్రీను, బొడ్డేటి దేముళ్ళు, శ్రీను, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com